Estd. 1930. Reg. N. M. 3152.

# జమీన్ రైతు

సంపుటి — 19
సంచిక — 45
★
5—11—48
శుక్రవారం

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

* సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు * నెల్లూరు * విడిపత్రిక 0-2-0 *

## చింతలదేవి సెటిల్మెంటు

### మంత్రులు మాధవమీనన్, సీతారామరెడ్డిగార్ల సందర్శనం

చింతలదేవి సెటిల్మెంటును సందర్శించి, దాన్ని రద్దుచేయుటలో నిర్బంధితుల అభిప్రాయాలు తెలిసికొనుటకు పరిశ్రమలమంత్రి సీతారామరెడ్డి, 'లా' మంత్రి మాధవమీనన్‌గారలు 31 తేది ఉదయం నెల్లూరువచ్చేసిరి. తిక్కవరపు రామిరెడ్డిగారింట్లో కొంతసేపాగి ఉదయం 9 గంటలనుండి బయలుదేరిరి. మంత్రులతోగూడా డి. ఐ. జి. డి. యస్. పి. కలెక్టరు మొదలగు అధికారవర్గ ; ఎ. పి. ; వంగల్లు కోదండరామరెడ్డి, జిల్లాకాంగ్రెస్ హనుమంతరావు, బొమ్మా శేషురెడ్డి ప్రభృతులు ప్రయాణం సాగించారు. మాధవమీనన్ సతి కుట్టిమ్మాళ్‌తోగూడా శ్రీమతి పొణకా కనకమ్మగారుగూడా వచ్చేశారు. ఎ. పి. వారు మంత్రులను 'పైలెట్' చేసింది.

దారిలో బిట్రగుంట సెటిల్మెంటుకొఆగి అచ్చటి పరిస్థితులనుతెలిసికొని, మేనేజరు కార్యాలయభవనం ఛాపపరిస్థితిరిగూర్చి అధికార అనధికార్ల సలహాలను తీసుకొనిరి. సెటిల్మెంట్‌స్కూల్ బాలురిచ్చిన 'గార్డ్ ఆఫ్ ఆనర్'ను అందుకొని, స్కూల్‌బాలికల కోలాటానందంలో పాల్గొనిరి. కుట్టిమ్మాళ్‌గారు జాతీయ పతాకారోహణగావించిరి. అతిథులను చల్లని పానీయాల్తో, తియ్యని గతివిమ్మపలాల్తో కావలికాంగ్రెస్ యలమందారెడ్డి ప్రభృతులు సత్కరించిరి.

మధ్యలో కావలిలో యానాది వసతిగృహాన్ని చూచి 1 గంటకు చింతలదేవిచేరిరి.

అదొక ప్రశాంత వాతావరణమధ్యంలో ఏర్పాటైన ఎనిమిదొందలెకరాల సువిశాల ఖండం. అవిద్య. అజ్ఞానం, మూఢత్వంతో దోమరులై దొంగలనాబడి, దోపిడీలకు అలవాటుపడి నైతికంగా పతనంచెందిన నూరుకుటుంబాలకు విజ్ఞానభిక్ష, నాగరికత ప్రసాదించి సభ్యమానవులుగా తయారుచేయనెంచిన సంస్కరణక్షేత్రం. 'దేవి' అగ్గిపెట్టెల ఉత్పత్తితో నెల్లూరుజిల్లాను పారిశ్రామికంగా దేశానికి పరిచయం చేసిన పారిశ్రామిక కేంద్రం.

6,7 లక్షలరూపాయలు ఖర్చుపెట్టి పశుపోషణ కేంద్రంగా స్థాపింపబడ్డ యీకేంద్రం లాభదాయకంగా లేక పురోభివృద్ధి కొంచెమందున, 1937 ప్రాంతంలో నేరస్థుల సెటిల్మెంటుగా మార్చబడింది

అచ్చట నేరస్థులకు వివాహాలేర్పాటు, వారిపై రిపోర్టు సూపరింటెండెంటు గ్రేడుగల ఒకపోలీసుఉద్యోగి మేనేజరుగా ఆతని యాజమాన్యాన నడుపబడుతున్నది. వారికి మగవానికి రూపాయి, ఆడవారికి పదణాలు దినకూలీయిచ్చి వారిచేత వ్యవసాయం, నేత, అగ్గిపెట్టెల పరిశ్రమలను అభివృద్ధి పరచి, వారికి విద్యాబుద్ధులు గరపడం ప్రభుత్వోద్దేశ్యం.

కాని సెటిల్మెంటును సందర్శించి అచ్చటి పరిస్థితిచూస్తే ప్రభుత్వం దానిపై వెచ్చించినధనం దుబారా ఏమోననిపిస్తుంది, అచ్చటి నిర్బంధితులకు ఒకశిబిరం అక్కరలేకుండాలని యిష్టంలేకుండునేమో వారి గృహాలు పశువుల కొట్టాలుగావుంది. అచ్చటి చేతివృత్తులు ఆరోగ్యపాత్రి సెటిల్మెంటు వెలిలా వసతిలో వుంది. విద్యావిషయకంగా మాత్రం వారికి చాలా లాభం చేకూరిందనే చెప్పొచ్చు. ప్రయత్నానికి ప్రతి ఏటా దీనికి లక్షరూపాయలు ఖర్చవుతున్నందున, యిలాటి సెటిల్మెంటులను రద్దు చేయ ప్రభుత్వంచేసింది, కాని జిల్లా కాంగ్రెస్ కమిటీ సూచనపై తాత్కాలికంగా రద్దును అపి

'లా' మంత్రి



మాధవమీనన్



49 వ జన్మదినోత్సవ సందర్భమున నిరంతర, నిష్కల్మష, నిర్వ్యాజ, స్వార్థత్యాగియు, రైతు లోకబాంధవుడగు రంగాజీకివే మాజోహారులు

పరిశ్రమల మంత్రి!



శ్రీ సీతారామరెడ్డి

పెట్టా మంత్రులు పరిస్థితుల స్వయంగా చూడటకు వచ్చేసిరి.

జిల్లా కాంగ్రెస్ కమిటీవారు మంత్రులకు సమర్పించిన మెమోరాండంలో యీక్రింది విషయాలు తెలియజేశారు:- సెటిల్మెంటు ఆర్థిక స్థితిని మూడు విధాలుగా విభజించవచ్చు.

(1) వ్యవసాయం పైప్రభుత్వం పెట్టిన ఖర్చు దాని ఫలితం (2) నేత పరిశ్రమ (3) అగ్గిపెట్టెల ఉత్పత్తి—

• వ్యవసాయం మీద 1940 నుండి 1948 వరకు ప్రభుత్వం రూ. 31,528-6-6 లు వినియోగపరచింది. సెటిల్మెంటు ప్రారంభించినపుడు, వ్యవసాయానికి పనికిరాని భూములు వ్యవసాయానికనుకూలంగా మార్చబడ్డవి. ఈవిధంగా 200 ఎకరాల మాగాణి. 100 ఎకరాల మెట్టభూమి వ్యవసాయంక్రిందకొచ్చింది. పిటీవల్ల, ప్రస్తుతపద్ధతులతోగూడా రూ 34,698-2-2లు ప్రభుత్వానికి వచ్చింది. భూమి బాగుపరచుటకు 58,757-12-3 ఖర్చయింది. ఆభూములు యిప్పుడు రెండులక్షల ఖరీదు చేయగలవు.

•• చేనేతమగ్గాలు 60 వున్నా సరైనఆదరణ లేక దినానికి 5 మగ్గాలకంటే పనిలేకపోయింది. ఈవిధంగాఅయినా వినియోగానికంటే, ఫలితమే ఎక్కువముట్టింది, నేతపై రూ 43,874-3-0 లు ఖర్చుపెట్టింది. దానిద్వారా రూ 44,000-0-0 లు ముట్టింది.

••• అగ్గిపెట్టెల పరిశ్రమ కుటీరపరిశ్రమగా సాగింది. అదిగూడా 1941 నుండి 43 వరకు రెండు సంవత్సరాలు మాత్రంజరిగి తర్వాత మూలబడ్డది.

—కొరవ 8-వ పేజీలో.

SPRAY PAINTING

1 Cars
2 Buses
3 Lorries
4 Cycles
5 Sign Boards
6 Buildings
7 Furnicures
8 Etc Etc

Fresh Stock of Paints arrived. To select your beloved colour hurry up right away
TO
GENERAL ENGINEERS,
OPP. PEDDABAZAR MARKET
NELLORE.

కమ్మనిభోజనం: కంటినిండానిద్ర::
కావాలంటే నేరుగా
క్రింది హోటల్‌కు పోండి
— పద్మాలాడ్జి —
[బ్రాహ్మణ కాఫీ & భోజనం]
బోర్డింగు & లాడ్జింగ్
ఏ. బి. యం. గరల్సు హైస్కూల్ ఎదుట
సుబేదారుపేట — నెల్లూరు


ప్రఖ్యాతి చెందిన
లక్ష్మి సుగంధ
వక్కపొడి
అన్నిచోట్ల దొరుకును
లక్ష్మి బీటల్‌నట్ వర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
వక్కలు పొడిచేసి యివ్వబడును.

కల్పపురుష లేహ్యం
ఆంధ్రదేశ
మునందు మొదటినుండియు
ప్రసిద్ధికెక్కినది.
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

కుష్ఠు ★ బొల్లి
వగయిరా మేహమచ్చలు - తెగ - సవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స-
వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు.
బి. రెడ్డి అండ్ కో., [రిజిష్టర్డు]
గోపాలపురం — తూర్పు గోదావరిజిల్లా.
(వయా) — తణుకు.

# వివిధ రంగాలలో ఆచార్య రంగా

'ఉమేష్'

వలుమఱుంగా కాంగ్రెసును ఐక్యంచేసి నవజీవముపోసి నూతనచైతన్యము కలిగించి సజీవమైన పాటిలేనిసంస్థగా సముద్ధరించడానికి సదా ఆరాటపడే వారిలో అగ్రగాములు ఆచార్య రంగా. అనుబంధ వర్గసంస్థలద్వారా వర్గచైతన్యముతోపాటు వర్గసామరస్యతను సాధించుకొంటూ కాంగ్రెసుకు ద్విగుణీకృతమైన సహకార సహాయసంపత్తులను చేకూర్చడంలో అగ్రతాంబూలము ఆచార్య రంగాగారిదే. అభ్యుదయకరము ఆధునికమునై సమస్తశ్రామిక వర్గాలకు సమానహక్కులు, అవకాశాలు, అధికారాలు ప్రసాదించే విశిష్ట విశిష్ట ఆశయమైన రైతు కూలీ ప్రజారాజ్య విధానమును రూపొందించి మహాత్మాజీ ఆశీర్వాదామోదములు పొంది కాంగ్రెసుకు కొత్త జీవము, జీవముపోసిన సిసిపిపోకడకు నూతనసంధానకు దోహదమిచ్చిన పురోగామి ఆచార్య రంగా పెద్దరికమున కారణాలవల్ల కాంగ్రెసు ఆశయము నిదే మాటలలో నిర్వచింపకపోయినా భావస్వరూపాంశ మెందుగా ఆమోదించక తప్పలేదుకదా. కాంగ్రెసు కార్యదర్శి హోదాలో శ్రీ శంకరరావుదేవ్ కాంగ్రెసు ఆశయాన్ని యిదే మాటలలో ఒకసారి ఉద్ఘాటించారు కూడా. కాంగ్రెసు నూతన నియమావళి సిద్ధయిందినపుడు "నిర్వాహపద్ధత్వము"న్నది సూచించి సంస్థ కతముకడుగాకుండా తప్పించడానికి తోడ్పడినారు. ఆర్థిక ఉపసంఘములోను, వ్యవసాయ సంస్కరణల సంఘములోను సభ్యులుగావుండి అభ్యుదయకర విధానాలను ప్రోత్సహిస్తున్నా. కాంగ్రెసును నేలరాయాలని కలలుకంటున్న కమ్యూనిస్టు సోషలిస్టుల గుట్టును బట్టబయలుచేసి కాంగ్రెసుకు కలకాలమునుండి వున్న పరువుప్రతిష్ఠలు పడిపోకుండా కాపాడడానికి ప్రజాభిమానము చూరగొంటూ అవిరతకృషిచేస్తున్నారు. ఆగ్ర కాంగ్రెసు నాయకులలో సిద్ధాంతరీత్యా వీరే అపార్థం దూషణకు ఎక్కువ గురి అవుతున్నారంటే వీరు మాతృసంస్థకు చేస్తున్న మహత్తరసేవ బోధపడుతుంది. కేంద్ర కాంగ్రెస్ కార్యవర్గ విస్తరణకు ఆదివసంఘాంలో వన్నిహిత సంబంధ ప్రాతినిధ్యమునకు ఏనాటినుండో ఆందోళన చేసి గాంధీజీ ఆమోదముపొంది నేటికి సాధించగలిగినారు. కేంద్ర పార్లమెంటరీబోర్డు కేవలము అర్హులైన నియామకముమీదనే కాకుండా సగమువంతు ఎన్నికపద్ధతిమీద ఏర్పడాలని సూచించి ఆమోదింపచేసినారు. తమ అధ్యక్షముక్రింద ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసభకు అనుబంధసంస్థల ప్రతినిధులను యువనాయకులను ఆహ్వానించి అనుభవముచే కూర్చుతూ ఆదర్శప్రాయమైన ఆధారాలను నెలకొల్పినారు. తొలిసారిగా రాజకీయ విద్యాలయాలను కాంగ్రెసు పర్యవేక్షణక్రింద నడుపుతూ రాజకీయ విజ్ఞానమును యువకులమర్యాదలకందిస్తున్నారు. రాష్ట్రకాంగ్రెస్ ఆఫీసులో పరిశోధనశాఖను నెలకొల్పి ఆర్థిక సాంఘిక వ్యవసాయిక వైజ్ఞానిక విజ్ఞానాభివృద్ధికి హెచ్చు అవకాశాలు కల్పించారు. కాంగ్రెసు సేవకులను నియమించి ప్రజాసేవరాలకు పాటుపడుతూ ప్రజామోదము పొందుతూ కాంగ్రెసు పట్లగల అభిమానమును అక్షుణ్ణంగా నిలబెట్టుటకు దోహదమిస్తున్నారు.

రైతాంగానికి రంగాజీచేస్తున్న అద్వితీయమైన సేవనుగురించి అంతగా చెప్పడం కొంత దగ్గినేర్పునప్లే. భారత రైతు ఉద్యమ పితామహుడు ప్రపంచ రైతు ఉద్యమ ప్రముఖనాయకుడైన ఆచార్యరంగానుగురించి చెప్పదలుచుకుంటే వారి అనుపమానమైన సేవకు అనాదరణచూపినప్లే. పండిట్ నెహ్రూ పార్లమెంటులో నన్న ఒక్క ప్రశంసావాక్యమే వారి సేవను వేనోళ్ల చాటుతుంది. "రంగాజీ ఉండగా రైతాంగాన్ని ఎవరైనా ఎలామరచిపోగలరని భారతప్రధాని బాహాటంగా ఉద్ఘాటించారంటే యింకేమికావాలి? రైతాంగ విద్యాలయాలు యేర్పాటుచేస్తూ పేద రైతు యువకులకు విజ్ఞానముచేకూర్చుతూ స్వచ్ఛంద సేవకులుగా తయారుచేయడానికి వీరెగదా ప్రప్రథమము. రైతుభజనావళిద్వారా అనన్యప్రచారం ద్వారా రైతాంగములో నిద్రపోతున్న శక్తిని రేకెత్తించి ఉద్యమింపచేయలేదా? రైతుదండులను నడిపి ఉత్తమ ఉద్యోగము కలిగించడములో ముందడుగు వీరిదేకదా? అఖిలభారత ఉత్పత్తిదారుల సభ వగైరా వివిధ గ్రామ ప్రజాసంస్థల సమిష్టి సంస్థయైన "రూరల్ పీపుల్స్ ఫెడరేషన్" ఏర్పాటుచేసి ప్రభుత్వపు రికగ్నిషన్ పొంది ప్రభుత్వ ప్రతినిధివర్గాలలోను ఉపసంఘాలలోను ప్రాతినిధ్యముపొందుతూ ప్రజలకు చేస్తున్న సేవను గురించి వేరే చెప్పనక్కరలేదుగదా. ప్రపంచ రైతు సభ నిర్మాణములోను నిర్వాహకులలోను ఎంతో ప్రముఖపాత్ర నిర్వహించుతూ ప్రపంచ రైతునాయకుల మన్ననలందుకొందుతున్న సంగతి లోకమంతా ఎరిగినదే. డబ్ల్యుపీపుల్సు లేని మన హిందుసంస్థ తరఫున ప్రతినిధిగా వెళ్లి వ్యక్తిగత ప్రతిభావిశేషమువల్లనే సభ్యత్వపు రుసుము కూడా చెల్లించలేని మనదుస్థితిని సమకూర్చుకొనేటంత ప్రజ్ఞను ప్రదర్శించడంవల్లనే వారు పరోక్షంగ కార్యవర్గసభ్యునిగా ఎన్నుకోవడం సంభవించింది. పారిశ్రామికసహాయ సంస్థవలె వ్యవసాయక సహాయసంస్థను నెలకొల్పాలని, రైతులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించాలని, అమెరికాలోవలె "సైరుకామగోయు" పద్ధతినమనరించి రైతులకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని కేంద్ర అసెంబ్లీలో పదేపదే ఆందోళనచేస్తూ రైతు సముద్ధరణకు చేస్తున్న కృషి అపారమని అందరెరిగినదేకదా.

చేనేత కార్మికసమస్య తెలియక కొందరు పెదచారినపెట్టాలని కొందరు రంగాజీ రైతునేతయా యని కూలీలగా వేరుచేసి నదరి స్వార్థచింతతో రాద్ధాంతికమైన అపవాదు నాయకత్వముకోరకు ప్రాకులాడుటా ప్రచారముచేయడానికి సాహసిస్తున్నారు.

ఇది విలయుకారరి, నిందయని, దూర్పసరమర తెలిసే ఏవ్యక్తియైనా తెలియకపోదు. వ్యవసాయ కూలికాంగ్రెసును స్థాపించి కమ్యూనిస్టుల ప్రగల్భాల ప్రాబల్యము వల్లార్పి అమాయక అధాగ్యకూలీలను సన్మార్గానపెట్టి సాయపడుతున్న దెవరు? రైతు కూలీ సామరస్యతావశ్యకతకు ఏనాటినుండో బోధిస్తున్న దెవరు? పారిశ్రామిక కూలీలకుమాత్రమే ప్రాతినిధ్యమని అంటున్న జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌లో వ్యవసాయకూలీకాంగ్రెసు, చేనేత కాంగ్రెసులాంటి సంస్థలకుకూడా ప్రవేశముండాలని పట్టుదలతో పోరాడుతున్న దెవరు? కేంద్ర శాసనసభలో వ్యవసాయకూలీలకు కనీస వేతననిర్ణయము జరగాలని, పారిశ్రామిక వ్యవసాయ కూలీలకు హెచ్చువసతులు కల్పించాలని ఆందోళనచేస్తున్న దెవరు? అంతర్జాతీయ కార్మికసభ కాన్ఫరెన్సు సమావేశానికి ప్రాతినిధిగా వెళ్లి మన జాతీయ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెసును గుర్తింపచేయడానికి వ్యవసాయిక, చేనేతకార్మికులసంగతి మన్నింప చేయడానికి పాటుపడినదెవరు? ఈప్రశ్నలన్నిటికి "ఆచార్యరంగా" అన్న ఒక్కసమాధానమే కదా.

కేంద్రప్రభుత్వములో ప్రధానములైన ఆర్థిక, ఆహార, విదేశాంగశాఖల స్థాయిసంఘములలో సభ్యులుగావుండి ప్రముఖపాత్రనిర్వహిస్తున్నారు రంగాజీ. కేంద్ర అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యదర్శిగావుంటూ పరిశోధనశాఖను నెలకొల్పి పార్టీని ప్రగతిమార్గములో పెట్టడానికి పరాకృషిచేస్తూ ప్రశంసలను పొందుతున్నారు. ఉపమంత్రి పదవికి పేరు సూచించబడినప్పుడు సరాసరి పటేల్‌వద్దకువెళ్ళి తానొంకచడంలేదని తోటిమిత్రులను అలవరచివచ్చిన నిస్వార్థత్యాగి ఆచార్య రంగా.

ఆంధ్రరాష్ట్రసిద్ధికి, అభివృద్ధికి ఆయనచేస్తున్న అవిరతకృషికి ఎన్నోఉదాహరణాలున్నవి. కొందరోజులలో ప్రారంభింపనున్న బెజవాడరేడియో కేంద్రము విషయమై ఎసెంబ్లీలో ప్రశ్నలువేసి యితరంగా ప్రయత్నించి సఫలంచేశారు. వంగమేశ్వరంప్రాజెక్టు కొరకై కేంద్రప్రభుత్వానికి వాగ్ని పునాదులువేశారు. అల్పసంఖ్యాకవర్గములకు ప్రత్యేక రక్షణలున్నట్లే వెనుకబడిన రాయలసీమవంటి ప్రాంతాలకు కూడా ప్రత్యేకవసతులు రాజ్యాంగచట్టములో కల్పించాలని వలహోయిన్ని రాయలసీమవల్ల తమకుగల అభిమానాన్ని రుజువుచేసు కున్నారు. రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షతక్రింద ఆంధ్రరాష్ట్ర పారిశ్రామిక ఉపసంఘమును నియమించి పారిశ్రామికాభివృద్ధికి పునాదులువేశారు. హైదరాబాదుసమస్యలో అనేకసార్లు పెద్దలతోముచ్చటించి పార్టీలో బలముచేకూర్చి శీఘ్ర పరిష్కారానికి సాయకశక్తులతోడ్పడి నైజామురాంగి పోగనే హైదరాబాదును విభజించి దాసారాష్ట్రంలో లీనంచేయాలని ఉద్ఘాటించారు. ఆంధ్రరాష్ట్రసిద్ధికై అనేకసార్లు కేంద్రపెద్దలతో ఆంధ్రసభ్యులనెల్లరను ఐక్యపరచి రాయలసీమ సమస్యలను సంపాదించడానికి శక్తివంచనలేకుండా ప్రయత్నించుతూ ఆంధ్రరాష్ట్ర సంపాదనవిషయంలో మన నాయకుల మధ్య ఐక్యతలేదని అంత సుందరంలాంటివారు చేస్తున్న అసందర్భమైన ఆర్భాటాలకు ఆస్కారం లేకుండా అవిరతకృషిచేస్తున్నారు.

నారుగుకోట్ల చేనేత పారిశ్రామికుల సముద్ధరణకై అఖిలభారత చేనేతకాంగ్రెసును స్థాపించి పెంపొందించి సంఘబలము హోదాచేకూర్చి వారికెంతో అండగావుంటూ సహాయపడుతున్నారు. కమ్యూనిస్టుల అలజడికలిగించి విద్యార్థిలోకాన్ని అనర్థము పాలుగాకుండా సన్మార్గానపెట్టడానికి స్థాపించబడిన అఖిలభారత విద్యార్థికాంగ్రెసునిర్మాణ నిర్వాహకులలో ప్రాతినిధ్య ప్రముఖపాత్రనిస్తున్నది. హరిజనోద్ధరణకై ఏనాటినుండో ఆదర్శప్రాయంగా సేవచేస్తున్న పురోగామి ఆచార్య రంగా.

వక్తగా ఎంత విఖ్యాతిపొందినదో గ్రంథకర్తగా అంతగానువెళ్ళారు రంగాజీ. "రంగుజాతులపోరాటము" అన్న వీరి ఉద్గ్రంథమును బట్టినుబోధి రంగుజాతుల సముద్ధరణసంఘము ప్రచురించుచున్నదంటే, దానిప్రతిభ తెలుస్తుంది. "ప్రపంచరైతాంగపు

కొనసా 7వ పేజీలో—

మొలకలు ★ ★ ★

పాలసపోటా
గుండుసపోటా
వెన్నసపోటా
★
చీనీమొలక
చీనీబెడ్డంటు

టెంకాయ— పలురకములగు మామిడి అంట్లు
మొలకలు విరివిగా తక్కువ వెలలకు సప్లయిచేయగలము.
యస్. బి. నాయుడు
కోట—గూడూరు తా॥ నెల్లూరుజిల్లా.

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణిడేపో.
"ఉపనిష్కారిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం - క్షుద్రవాతం - దద్దు - తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధముమాత్రమేవాడుడు, వ్యాధి వివరం తెలుపుడు. ఇంతకుమించినది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్ పోస్టేజి వేరు.
"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు), ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి:
7, సారంగపాణికోవెల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి:
15, పుగళియపిళ్ళైవీధి, తెప్పకుళం. P. O.
అన్ని మందులషాపులలోను దొరకును.

# బ్రిటిష్ మ్యూజియంలోకి చర్చిల్ చేరుకోవచ్చు!

ప్రేమ చెప్పలేదా, సందుదొరికితే చర్చిల్ ప్రసంగంవదలడని? రష్యామీదా, ఇండియామీదా మళ్లీ ఎగురుడు ఆరంభించాడు. చర్చిల్‌మీదపెట్టి, వర్గానికి స్టాలిన్ శతమానం చదివించాడు. బెర్లిన్ నేపే అలాగేవుంది. అట్లాంటిక్ ఒడంబడిక కుదిరింది; అమెరికా, కెనడా, ఇంగ్లాండు, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం, లగ్జెంబర్గు కలిసి, పశ్చిమ యూరపురక్షణకై అవసరమైన మిలిటరీ బందోబస్తు చేసుకున్నవి. కామన్వెల్తురాజ్యాలు తమలోతాము, తమ బంధువర్గరాజ్యాలతోకలిసి, సాయుధ పరికరములలో పరస్పర సహాయంచేసుకుని, యుద్ధంవస్తే పన్నాహానికి కలిసి కట్టుగానిలబడగలవని తోస్తుంది. వైమానికంగా అమెరికా బంపకుతున్నది; బ్రిటన్‌లో నుంచి కొత్తవిమానాలకు వాటికితగిన సాయుధ పరికరాలకు, సొమ్ము వినియోగిస్తున్నారు.

ఇక చర్చిల్-స్టాలిన్ సంవాదానికి తిరిగివస్తాము బెర్లిన్‌నేపే తెగకపోవడానికి రష్యాకారణమనిచెప్పి, ఉరుకోక-దేశాలనుమింగాలని రష్యా ఎగబడుతున్నదని చర్చిల్ అనేసరికి, స్టాలిన్ మండిపడి బెర్లిన్ నేపే పెంపకానికి బ్రిటన్ అమెరికాములాయే కారణమని, అమలాలోకి పరమదుర్మార్గుడు చర్చిల్‌అని చెప్పినాడు. ఒకఘోరయుద్ధంతర్వాత ప్రజలు విసిగివున్నారు. శాంతికాములైన ప్రజాపక్షముల శక్తిని

> **లోకాభిరామాయణం**
>
> చండి జగన్నాథం
>
> రదు ఈవిధంగా సర్కార్ పర్వములోకి వస్తారు. 40 కోట్ల పౌనుల పెట్టుబడివుంది ఈ పరిశ్రమలో. బ్రిటన్‌లోని పెద్దపరిశ్రమలలో ఇది మూడవది. ఈ విషయంలో పార్లమెంటులో బ్రహ్మాండమైన 'యుద్ధం' జరుగనున్నది. కన్సర్వేటివ్‌పార్టీ దేశీయ ధనవంతులపక్షాన పోరాడుతుంది. చర్చిల్‌నోటికి ఆ సమయంలో తాళమేలేదు.
>
> వీరి తాటాకు చప్పుళ్లకు జడిసి బిల్లు ఆగదు. కాని అది చట్టమై అమలుకు వచ్చేసరికి 1950 దగ్గర పడుతుంది. వెంటనే ఎన్నికలు. అందులో 'ఆ చట్టాన్ని రద్దు చేయిస్తాం. వోట్లీయండి' అని అడిగి కన్సర్వేటివులు ప్రచారంచేసి, నెగ్గి, పార్లమెంటుకు మెజారిటీతో రాగల్గితే, ఆ చట్టం మొదలు అన్ని జాతీయమైన పరిశ్రమల చట్టాలవరకు రద్దు ప్రయత్నం జరుగుతుంది.
>
> ఐతే బ్రిటిష్ ప్రజలు పిచ్చివుల్లాయలుకారు. అంతయుద్ధం గెల్చి తర్వాత అనుకుంటూ వచ్చిన చర్చిల్ నాయకత్వానికే స్వస్తి చెప్పినవారు —1945

కున్నారు.

బర్మాలో స్వతంత్ర జాతీయప్రభుత్వం రాగానే భూమివమస్య చర్చకువచ్చింది. భూమిని వాడుకొనే యుంచేదామనుకున్నారు. రైతులుకానివారివద్ద వుండే భూమిఅంతా సర్కార్ పరమైపోయిందన్నారు. 50 ఎకరాలవరకూ రైతులైనవారికి స్వంతంగా సేద్యానికి వుంచుకోవచ్చునన్నారు.

బర్మా వ్యవసాయమంత్రి భూమిస్వామ్యం విషయమై ఈవిధంగా నిర్వచనంచేశారు.

ఎవరికీ భూములు స్వతంతావు. అన్నీ సర్కారుకు చెందినవి. వ్యవసాయం చేస్తూ, పొలంలో తానుండగల హక్కు మాత్రమే రైతుకు వుంది. కొత్తచట్టం ప్రకారం భూస్వామ్య- పాలికావు విధానములను క్రమపకారం చేయడానికి మార్పుడానికి, రద్దుచేయడానికీ సర్కార్‌వారికి అధికారం కలిగింది. పొలం స్వాధీనపరచుకొని పంపకం చేయడానికి— వ్యవసాయం చేసే రైతులకో, సమష్టి వ్యవసాయానికో, సహకార వ్యవసాయానికో, ఇవ్వడానికి అధికారంవుంది. కొన్ని జిల్లాలలో మాత్రం మొదట ఈచట్ట ప్రకారం అవలంబిస్తాము, పొలం లేని పేద వ్యవసాయ దార్లకు తలకు పనియకరాల వంతున పంపకం చేయిస్తాము?

యుద్ధానికిపూర్వం ఒకకోటి 20 లక్షల ఎకరాల పొలం వరిపంట వేసేది. బర్మాలో వుండేది. యుద్ధానంతరం అది 90 లక్షల ఎకరాలైనది. ఇటీవలి అల్లకల్లోలంలో వ్యవసాయం అయ్యే పొలం మరి కొంచెం తగ్గింది.

వరివంటేపొలం, ఇతరమైన భూమిఅంతాకలిసి సాగయ్యేది మూడుకోట్ల 57 లక్షల ఎకరాలు. ఇందులో రెండుకోట్ల 50 లక్షల ఎకరాలు భారతీయులవి అయిదువేలమంది భారతీయులుకలిసి మొత్తంమీద అంతపొలాన్ని కల్గివుండినారు.

పరిహారం స్వంతదారులకు అతిస్వల్పం. ప్రస్తుతం సర్కారుకు పొలంమీదచెల్లించే కిస్తీ 12 రెట్లు మేలురకంపొలానికి. కిస్తీ 5 రూపాయలు. దానికి పరిహారం ఎకరాకు 60 రూపాయలు. తగ్గురకం పొలానికి ఒకరూపాయికిస్తీ, దానికి పరిహారం 12 రూపాయలు.

ఈ పరిహారంచాలదని చెట్టియార్లవాదం.

ఈ పొలాలన్నీ అరుమానాలక్రింద రైతులు రెండుతరాలుగా అప్పులు చెల్లించలేక పోగొట్టుకున్నవిగనుకనూ, వడ్డీలక్రింద రైతు చెల్లించినదంతా లెక్కవేసి పరిహారంమొత్తంలో తగ్గించవలసివుంటుందని బర్మా సర్కార్‌వైపు ఒకవాదం.

ఇండియా—బర్మాప్రభుత్వాలు ఈవిషయమైకొంత సంప్రదించినవి. న్యాయంగా పరిహారం ఎంతో ఆంతాఇవ్వడం న్యాయమే. అంతకుమించి, మనం అడగగూడదు. అడిగి లేదనిపించుకోరాదు.

## ★ సందుదొరికితే చర్చిల్ ప్రసంగంవదలడు!
## ★ బ్రిటన్‌లో ఇనుము-ఉక్కు పరిశ్రమ జాతీయం
## ★ ఇక పోస్టు బంట్రోతులు- ఆఫీసులు అక్కర్లేదు
## ★ బర్మాలో భూములు జాతీయం జేస్తున్నారు!

ఎదిర్చే శాహసంచాలక, చర్చిల్‌మళ్లా వెంటనే యుద్ధానికి దిగలేడుకాని లేకపోతే సర్వనాశనకార్యానికి ఇది వరకెన్నడో అమలా పూనుకొనివుండెడివనికూడా స్టాలిన్ తెలియజేసినాడు. 'నీకటువంటి కుంఠవు గనుకనే నీదేశంలోనే నీకు పరువంకల్గిందోయ్' అని స్టాలిన్ చర్చిలును హేళనకూడా చేసినాడు.

ఇండియామీద చర్చిల్‌గారుచేసిన రిమార్కులకు ఘాటుగా మారిసన్, కటువుగా పటేల్ జవాబుచెప్పినారు. మారిసన్ బ్రిటిష్‌మంత్రి పటేల్ మన మహామంత్రి. చర్చిల్‌ప్రసంగం 'బేజవాబ్దారీ-దుర్మార్గపు కూతలు'అని మారిసన్‌అన్నాడు. యుద్ధంలో అంత పెద్దరికంసంపాదించి, కడకు ఇంత పెదవాయనైనావేమిః అని మన సర్దార్‌జీ అడిగినాడు. 'అంతకష్టపడి ప్రజాస్వామికాన్ని రక్షించి, దానినే తిరిగి చేతులారా నాశనంచేస్తావంటావేమయ్యా?' అనికూడా సర్దార్‌జీ హితవుగా చెప్పినాడు. (మనలోమాట; కష్టపడి స్వేచ్ఛను సంపాదించుకుని-దానిని అమలపించాలెగాని, మనం దానిని సంకుచితపరచకూడదుమమండీ!)

బ్రిటిష్-కిరీటం, ఈ రెండుమాటలు చర్చిలుకు ప్రాణంతో సమానములు. కామన్వెల్తుముందర బ్రిటిష్, నెత్తిన కిరీటంలేకుంటే, దానిసబోయేవాళ్లందర్నీ చేర్చి వాళ్లందరినీ సంరక్షించవలసినంతపని మనకేమిః అని చర్చిల్‌వాదం. నన్నడుగుతే ఏమీలేదు. బ్రిటన్ అద్దిదాక్షత వహించనక్కరలేదు-స్వసంరక్షణకై ఈతతంగంఅంతా లోకోద్ధరణపేరిట అవసరమైతే అది వేరేసంగతి.

బ్రిటిష్ కామన్వెల్తు అంటే బ్రిటిష్‌రక్తబంధువులైన జాతులుతప్ప మిగతావారు కలియరనిచెప్పి, బ్రిటిష్ అనేమాటను తీసేసి, కామన్వెల్తుకూటాన్ని పెంచి, అందులో బ్రిటిష్‌వలసకుజిరిని ఎక్కువచేయాలని బ్రిటిష్‌పరిపాలకుల సంకల్పం. అది పనికిరాదంటారు ఈ ధృతరాష్ట్రి 'కిరీటి'

అందుకనే కన్సర్వేటివ్‌పార్టీలోకూడా చర్చిల్ ఇక పనికిరాడని, ఆయనసునెట్టేసి, ఈడెనాయకత్వం నమకుకావాలని అంటున్నారు. తన పుస్తకాలతో బాటు, బ్రిటిష్ మ్యూజియంలోకి చర్చిల్ రిటైర్ కావచ్చును.

• • •

ఇనుము-ఉక్కు పరిశ్రమను బ్రిటన్‌లో జాతీయం చేయబోతున్నారు. మూడుంతిలముంది పనివా-1948 ఈమూడు సంవత్సరాలలో తమదేశ చరిత్రలో ఎన్నడెరుగని అద్భుత పరివర్తనం, సంరక్షక శాసనానికి సిద్ధమై వుండగా. తిరిగీ తమ కొంపలు ముంచేవారికే వోట్లిస్తారాః మహామహా దౌర్జన్యాలు గావించిన దివాదాలకు ఎదురు తిరిగి జమీన్‌రైతులే తమ యిష్టంవచ్చినవారికే వోట్లిచ్చారుగదా! వోటువిలువ చక్కగా తెలిసిన బ్రిటిష్ ప్రజలు తమ హితైషు లెవరో ఎరుగుదురు.

• • •

ఇది విన్నారా? నేపథ్యం ప్రర్తించబోయే వైపరీత్యం ఫలమైతే, ఇకమీరు జమీన్‌రైతుపోస్టులో రానేరాదు. అంతా అల్ట్రాఫాక్సు!

అదేమిటా? 1,047 పేజీల నవల మూడుమైళ్ల దూరంలో వుండే ఒక పట్నవాసానికి ఇక్కడనుంచి ఆ నవలను పంపుతాము. సరిగా మూడు నిమిషాలలో అక్కడ నవల అంతా అందబోతుంది. దానికి పెరిజూ, ఒక సెకండ్‌లో 30 బొమ్మలు చెరిపివేగగల అల్ట్రాఫాక్సు యంత్రంద్వారా పంపవచ్చును. అక్కడ అందుకనే మనిషి వాటిని తీసి, ఫోటోడెవలప్‌చేసి, ప్రింట్‌చేసి ఇచ్చేసరికి సరిగా 45 సెకండ్లు పడుతుంది.

అతివేగంగా అయితే అర్మీసిగ్నల్ డిపార్టుమెంట్‌లో ఇదివరకు 24 గంటలుపట్టేది. దీనిమూలంగా 10 నిమిషాలు పడుతుంది.

వరిలతలంమాటలు ఒకనిమిషంలో వెయ్యిమయిళ్ల దూరంలోకి పోగలవు. పెద్ద పత్రికలన్నీ ఈవిధంగా దూరదేశాలకు క్షణం వెళ్లగలవు. ఉత్తరాలు ఇంక తపాలాకచ్చేరీలు, పోస్టుబంట్రోతులు అక్కరలేదు. న్యూయార్కులోనుంచి అల్ట్రాఫాక్సుద్వారా నిమిషాలమీద ఉత్తరంలో సంగతులు తెలిసిపోతవి.

• • •

రంగంవెళ్లడం సరదా-వాయురువాన, నెచ్చెలికలిసి రంగమెళ్లిపోదాం. రంగం (రంగూన్—బర్మా) వెళ్లి ఏదోపనిచేసుకుని హాయిగా కాలం వెళ్లబుచ్చేకాలం కొన్నాళ్లవుండెనన్నమాట.

మనదేశంనుంచి అందరూ పనిపాటలకే రంగం వెళ్లలేదు. దబ్బుమాటలతో అక్కడకుపోయి, వడ్డీ వ్యాపారాలు సాగించి, అమితంగా ఋణపడిపోయిన బర్మారైతుల పొలాలను అనేకులు మనవారు నాలకోటకెళ్లులకే, వారంకేసీరలకే, ఉక్తపసరు


నెల్లూరు అడిషనల్ డి॥ ము॥ కోర్టులో

అసలు నెం 269 of 1948

వేములపాటి వెంకటసీతారామయ్య వాది.

అల్లంపాటి గంగిరెడ్డి ... } ప్రతి
అల్లంపాటి మాధవరెడ్డి .... } వాదులు.

వాది మీమీద ఈ నెంబరున 27-5-1945 తేదిగల ప్రోనోటుబాపతు ఆ స లు వాయిదాలు రు 900-0-0 లు రాబట్టుకొనుటకుగాను దావా తెచ్చియున్నారు. మీరు తే 16-11-48 ది పగలు 10 గంటలకు పై కోర్టువారియెదుట హాజరయి మీ ఆక్షేపణ తెలుపుకొనవలయును. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడును.

బంధువుల నరసింహమూర్తి.
వాదివకీలు.



నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.





డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.





—క్షీరబల—

పక్షవాతము - రక్తవాతము - కీళ్లనొప్పులు
మొదలగు సమస్త వాతవ్యాధుల
పోగొట్టును,

కల్పాశ్రమము — నెల్లూరు



ధాతువృద్ధికి

★ ఆనందరసాయనము

★ సీసా 1-కి రు 5-0-0 లు

సి- ఆర్- గోపాల్ బ్రదర్సు,
ట్రంకురోడ్డు—నెల్లూరు

## పెళ్లికట్నం రు 116 లు

అత్తివరపు వెంకట దశరథరామిరెడ్డి గారికిని – మోహనమ్మగారికిని ౧ తేది రాత్రి జరిగిన పెళ్ళిపెళ్ళి మహోత్సవ శుభ సమయమున జమీన్ రైతుకు రు 116 లతో సత్కరించినందులకు వధూవరులకు మా కృతజ్ఞతా పూర్వక వందనములు. దయామయుడగు పరమేశ్వరుడు వధూవరులకు శుభము నొసగుగాక—

నెల్లూరు వెంకటాద్రినాయుడు,
పత్రికాధిపతి.

# జమీన్‌రైతు

సర్వధారి కార్తీక శుద్ధ పంచమి
5–11–1948 : : శుక్రవారం

## జమీన్‌దారీ రద్దుచట్టం

★

ఎట్టకేలకు జమీన్‌దారీ రద్దుబిల్లు శాసనసభలో ఆమోదింపబడి శాసనమైంది – యిక కౌన్సిలులో చర్చజరుగవలసివున్నది. అది వారం రోజులకంటే ఎక్కువపట్టదు. అదీ నవంబరు సమావేశంలో పూర్తికాగలదు. డిసెంబరులో చట్టమై 1949 జనవరిలో తప్పక అమలుకు రావచ్చునని మనం ఘట్టిగానమ్మవచ్చును.

ఈ శాసనం విషయంలో ప్రథమాన్నుండి యెన్నో ఆటంకాలేర్పడినవి. ఇనాములను తొలగించేట్టుచేయవలెనని ఒకముఠావారున్ను, అసలే శాసనంకాకుండా చెయ్యాలని మరొక ముఠావారున్ను – మంత్రింగం మారుతుందేమో – ఈ గౌరవాధిక్యాలు తమకే దక్కాలని మనమే పొందుదామని ఆలస్యంచెయ్యడానికి మరొకముఠావారున్ను ప్రయత్నించారు.

హైకమాండుయొక్క పొరపాటుచే యీ శాసనానికి అవరోధం - భంగం - ఆలస్యం జరిగిందనిగూడా మనం గమనించవలసివున్నది. హైకమాండువారు యీబిల్లునుగూర్చి ఒకమాటు సలహాలివ్వడం బాగుంటుందిగాని - మొదటినుంచి చివరదాకా అన్నిఘట్టాలలోను ప్రవేశం కల్పించుకోడం ఏమాత్రం సబబుగాలేదు.

మంత్రింగం యొక్క బలహీనత వల్లగాని - శాసనసభ్యుల దుష్ప్రవర్తనవల్లగాని - అంతరంగికముఠాల స్వార్థపరత్వం వల్లగాని - హైకమాండుయొక్క జోక్యంవల్లగాని యీ శాసనంలో అనేక లోటుపాట్లేర్పడినవి. పెద్దలోపం యినాములను మినహాయించుట. ఈవిషయంలో హైకమాండువారు యీరాష్ట్ర పరిస్థితులు తెలియకుండా అనర్థంగా ప్రవర్తించారు. దీనివల్ల మంత్రింగానికి తీరని కళంకంఏర్పడ్డది. ప్రభుత్వప్రతిష్ఠ – కాంగ్రెసుప్రతిష్ఠ రెండూ దెబ్బతిన్నవి. యెన్నికల ప్రచారాకవాగ్దాన భంగంగూడాజరిగింది. ఈవిషయంలో మొన్న జయించిన రాష్ట్రపతి పట్టాభిగారు ఆదిష్టాన కాంగ్రెసువర్గానికి - రాష్ట్రప్రభుత్వాలమధ్య వుండవలసిన సంబంధములగూర్చి చెప్పిన అభిప్రాయము చాలా సమంజసంగావున్నది. ఎట్లయితేనేం 1936 యినాములు యీపద్దు శాసనమునుండి మినహాయించబడినవి – తర్వాత బకాయిదాకీలు: 146 సంవత్సరాలుగా జమీన్‌రైతులు సాంఘిక - ఆర్థికరాజకీయంగా దెబ్బతిన్నారు. జలాధారాలు చెడిపోయినవి. వ్యవసాయం కుంటుబడ్డది. మీదుమిక్కిలి జమీన్‌దార్ల దుష్పరిపాలనవల్ల అనేక చెప్పరాని యిబ్బందులు తటస్థించినవి. యిటు జమీన్‌దారు - అటు ప్రభుత్వము యిద్దరూ చిన్నచూపు చూచారు. అధికశిస్తులు – జలాధారాలు శిథిలమగుట – పంటలు నశించుట – పైర్లు ఎండిపోయినప్పుడుగూడా శిస్తుమినహా ఇవ్వకుండుట. జాయింటుపట్టాలలో యితరులు కట్టవలసిన శిస్తులుగూడా కట్టినవాడిదగ్గరనే వసూలుచేయుట – శిస్తుచెల్లించినవాటికి తిరుగా వసూలుచేయుట – కోర్టుఖర్చులు నెత్తినబడుట – రైతుకు తెలియకుండానే భూములు ఏలం బడిపోవుట మున్నగు అనేక యిబ్బందులచే జమీన్‌రైతులు కుంగి కృశించి నాదారులైపోయి వున్నారు. ఈ సందర్భాల్లో బకాయిలేర్పడ్డవేగాని - యివ్వవలసిన శిస్తులుగాని - ఇవ్వకలిగివుండటం. ఇవ్వగలిగిఇవ్వకుండుటమొదలగుకారణాలతో బాకీపడ్డవిగావు. అధికశిస్తుల రూపేణా యీ 146 సంవత్సరాల్లో 200 కోట్లు అధికంగా వసూలుచేశారు. ఇవిగాక కోర్టుఖర్చులు - లంచాలు విపరీతము. ఈకారణాల్తో బకాయిలన్నవి పూర్తిగా తోసివేయవలసి వున్నవి. కాని యీ శాసనంలో గత రెండుఫసలీల బకాయీలుచెల్లిస్తే తక్కినమొత్తాలన్ని తోసివేయబడతవన్నారు. పైకారణాలేగాక నెల్లూరుకు దక్షిణప్రాంతమంతా 1355–1357 ఫసలీల్లో అనావృష్టివల్ల క్షామం యేర్పడ్డది. 1356 ఫసలీలో అధికవృష్టివల్ల పంటలు నష్టమైనవి. ఈమూడు ఫసలీల్లో చుట్టుప్రక్కల గవర్నమెంటుగ్రామాల్లో శిస్తుమినహా యిచ్చారు. జమీన్‌దారీల్లోమాత్రం మినహా యివ్వలేదు. కావున యీప్రాంతమంతా ఈ విధంగా గత మూడుఫసలీల్లో బకాయిలేర్పడ్డవి. ఆలాంటి పరిస్థితుల్లో గత రెండుఫసలీల బకాయీలుచెల్లిస్తే తక్కిన శిస్తుబాకీలన్నీ రద్దగుననుటలో ఎంతన్యాయమున్నదో గమనించండి. ఈ మొత్తాలకుగూడా పరిహారమివ్వండే తోసివేయడానికి వీలులేదు అని ఒక కారణంజెప్తారు. అట్లయితే రెండుఫసలీల బకాయిలుమాత్రం చెల్లిస్తే తక్కిన బకాయిల తోసివేతకు యీ కారణం అడ్డురాదా? ఒకవేళ అట్లా అడ్డువచ్చినా గత పర్యాయం ఋణపరిష్కార చట్టంలో అవకాశము కల్గించినట్లు బకాయిలన్నిటి తోసివేతకుగూడా యిప్పుడు నిల్వలోవున్న ఋణసవరణ చట్టంలోనైనా ఆవకాశం కల్పించవలెగదా? కావున యీబిల్లులో యిదొక పెద్దలోపం.

సొంతకమతాలు: జమీన్‌దార్ల సొంతకమతాల విషయంలో యీబిల్లులో చాలాలోపం జరిగింది. 1945 సంవత్సరంనుండి సాగులో వున్నఎడల అట్టిభూములన్నిటికి వారికి పట్టా యివ్వవలెనన్నారు. ఇదెంత గుడ్డితనమో భగవంతునికేఎరుక. ఈ సాగుబడిని చెప్పే లెక్కాపక్కాఅంతా యీ దినానికీ గూడా జమీన్‌దార్లచేతుల్లో వున్నది. ఇప్పటికే కావలసినంత దొంగసృష్టిజరిగిపోతున్నది. దీంతో బంజరుభూమనేదే లేకుండా అంతా జమీన్‌దార్ల పట్టాక్రిందకే చేరిపోతుంది. ఈ భూములన్నీ రేపు అమ్ముకొని సొమ్ముచేసుకొంటారు. భూమిలేని పేదసిక్కులకంతా వ్యవసాయాని కాస్కారంలేకుండా పోతుంది. మరొక కుంభకోణంగూడాచేసినారు – చేస్తున్నారు. రివిన్యూ ఏలంభూములన్నీ జమీన్‌దారుకు సంక్రమించవలెనని చట్టంలోవుంది. కాని యిలాంటి భూములన్నీ యిదివరకటినుండి వారి ఉద్యోగులు – రాజబంధువుల పేర పట్టాలువేసేస్తున్నారు. విక్రయాల ద్వారా – దరఖాస్తులద్వారా యీవిధంగా ఎన్నోభూములు అన్యాక్రాంతములైపోయినవి. ఇట్లే చెలగల గనులువగైరాలుగూడా అన్యాక్రాంతము చెయ్యబడినవి. ఈ బినామీ వ్యవహారాన్నంతా సరిదిద్దగల అవకాశం ఈ శాసనంలో వున్నదా? అసలు పరిహారం కావలసినంత యిచ్చేటప్పుడు తిరుగా భూములనుగూడా వారికి కట్టబెట్టడం అనాలోచితం. ఒకమూల వ్యవసాయసంస్కరణలు తక్షణం చేయవలెనంటూ – యీనాడు క్రొత్తసృష్టితో వేలకొంది ఎకరాలు ఒకరికి కట్టబెట్టడం కేవలము తగనిపని. పరిహారం:- పరిహార విషయంలో ఎక్కువ మొత్తమిస్తున్నారనే మా అభిప్రాయం. ఒక్కొక్కరికి ప్రైవేటాస్థులు - లక్షలాది క్రియంచేయగల రత్నాల ఆభరణాలు - యితరాస్థులు కావలసినన్నివున్నవి. ఇదంతా రైతుల కొల్లగొట్టినసంపదే. కావున యీనాడు యింతంత పెద్దమొత్తాలు పరిహారముక్రింద యివ్వడం పొరపాటు. అసలు వీరు శిస్తువసూలుదార్లంటూ – భూ క్షామందులకిచ్చేంతపరిహారం వీరికివ్వడం సబబా? అథవా ఏమైనా యివ్వదలచుకొన్నా వారి మనవర్తికి పెన్షనురూపేణా యివ్వడం సబబుగాని – యింతింతమొత్తాలు వారికి కట్టబెట్టడం వుచితంగా కన్పించడంలేదు.

ఇట్లే ఎన్నోలోపాలు యీ శాసనంలోవున్నవి. దీనికి కారణాలనేకములున్నవి. నేటి దేశకాంగ్రెసు ప్రాతినిధ్యవసరాలకు – ప్రజా వాంఛితాలకు తగినశాసనసభ ఆక్కడలేదు. ఎక్కువమంది స్వార్థపరులూ – ధనికవర్గ శాఖీయులు – సంకుచితస్వభావులు – హ్రస్వదృష్టిగలవారు యిందులో చొరబడివున్నారు. కాంగ్రెసువారంటుండగనే దేవతాస్వరూపులని యిదివరకనుకున్నాము. వర్గచైతన్య మొచ్చేవరకు యీశాసనం విషయంలోఅంతా బట్టబయలైపోయింది. కావున కేవలం రివిన్యూమంత్రి తప్పుఅనేవాదాన్ని మేము సుతరాం ఒప్పుకోము. కళా వెంకటావనే వ్యక్తి రివిన్యూమంత్రికాకుంటే యీ శాసనమే బయటికి వచ్చివుండదని మా అభిప్రాయము. వీరు కేవలం పట్టుదలతోను – ఏకదీక్షతోను – అత్యంతశ్రద్ధతోను – యెన్నో అవాంతరాలను దాటి – కష్టాల నెదుర్కొని – పువ్వుల నడిగమించి – సుడిగుండాలనుదాటి యీ శాసనం నెగ్గించగల్గినారంటే వారిని యెంతో అభినందించవలసియున్నది. వీరి పూర్వపుణ్యంవల్ల ప్రకాశం–కరంతుగార్లకు దక్కవలసిన అదృష్టం వీరికి దక్కింది. కావున యీ శాసనాన్ని నెగ్గించి శతాబ్దకాలంది సంవత్సరాలనుంచి మహాసంక్షోభంలో వుండిన పతిత జమీన్‌రైతుల నుద్ధరించినందులకు కళా వెంకటావుగారిని – ప్రధాన మంత్రిని – తక్కిన మంత్రింగాన్ని మేమభినందిస్తున్నాము.

కాని వెంటనే 1936 యినాముల రద్దుచట్టాన్ని తీసుకరావలెనని – యీ శాసనంలో గల లోపాలన్నిటిని ఆచరణలోనైనా యెంతవరకు సాధ్యమో అంతవరకు సవరించవలెనని రివిన్యూమంత్రిగారిని మరీమరీ కోరుచున్నాము—

—సంపాదకుడు.

## అసెంబ్లీలో జమీన్‌దారీ రద్దు బిల్లు చర్చ–పూవిమర్శ పూర్తిగా వచ్చేవారం

—సంపాదకుడు.

## —నోటీసు—

★

ఇందుమూలకముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:— నెల్లూరుటవున్ ఉస్మాన్‌సాహేబ్ పేటలోని పెద్యూతలాంభలా యిండ్లనివేశస్థలము షుమారు 27 అంకణములను అక్రమముగా - మోసముతో - హక్కు అనుభవములేని మా తోబుట్టువు బొడ్డుకూరి వెంకటసుబ్బమ్మ (షుంట్) పాపమ్మ వగైర నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట కాపురస్థుడు వైశ్యకులం – వ్యాపారం – పేటేటి కొండయ్యశెట్టి కుమారుడు గున్నయ్యశెట్టి విక్రియించు తన్నట్లు తెలియుచున్నది. మేమే వరిపూర్ణమయిన వారసులము అయినందున సదరు విక్రియము చెల్లనేరదని – యిందునుగురించి సదరు గున్నయ్యశెట్టికి నోటీసుగూడ యిచ్చియున్నాము. కాబట్టి యీఆస్తిని యితర్లు కొనుటగాని – ఆదుమానముగా వగైరాలు పెట్టుకొనుటగాని చెల్లనేరవు. అట్లు పరాధీనములు చేసేయెడల – సివిల్‌క్రిమినల్ చర్యలు తీసుకోబడునని యావన్మందికి తెల్పడమైనది.

చిత్తూరు
చెంచురామయ్య అండ్ బ్రదర్సు.


★ నేషనల్ లాడ్జి ★

మేము
మీకు
స్వజనమన్నది
మరువకుడు.

భవదీయుడు
—జి.వి. రమణారెడ్డి.

సర్టిఫికేట్

రివిన్యూ మినిష్టరు వచ్చినప్పుడున్నూ, మునిసిపల్ కమీషనర్ పీర్టీలోనమయములోనున్నూ, వీరు యేర్పాటుచేసిన డిన్నర్లు చాలాప్రశస్తంగా వున్నవని భోక్తలందరు శ్లాఘించారు. వీరు అభ్యున్నతి నందెదరుగాక.

—జమీన్‌రైతు.

# ★ ★ మళ్ళీ పెళ్ళి ★ ★

## పాత దంపతులే, కొత్త దంపతులైనారు

రాజీ—రహస్యఏర్పాట్లు

పెషన్సు కేసు, హైకోర్టులో పిటిషను విత్‌డ్రా చేసుకొనుట. మోపూరు సౌందర్యమ్మ పక్షంవారు ఆమె పేర ఖర్చువ్రాసిన కేసుకు ఖర్చు పెట్టినామనిచెప్పి 18 వేలు. మోహనమ్మకు మైనరుతీరినవెనక తమమీదకు రాకుండేట్లు హామీ యిచ్చుట—

అదిగాక అనామత్తుగా ఖర్చు పెట్టినామనిన రు 14 వేలున్నూ, అధినంగా (అపరాధం) మరొక రు 8 వేలు, కట్టు రు 22 వేలు దశయ్యవద్దపెట్టి మళ్ళీపెళ్లిఅయిన తర్వాత సౌందర్యమ్మకు యిచ్చుట—

1945 లో సౌందర్యమ్మ, మోహనమ్మగారల తల్లి శ్రీదేవమ్మ వ్రాసిన విల్‌నామామీద మోహనమ్మ వర్యజరపకుండేట్లు రు 25 వేలకు హామీయిచ్చుట.

స్థూలంగా ఇవీ మాకు తెలిసినంతవరకు రాజీఏర్పాట్లు—

• • •

పెళ్ళికొడుకుమీద జరుగుతుండే పెషన్సు 22/48 కేసు 2 తేదిన విత్‌డ్రా చెయ్యబడింది. మోహనమ్మ మద్రాసునుంచి నెల్లూరు రావడానికిగూడా కోర్టువారు అనుమతిచ్చారు. 3 తేదినాడు హైకోర్టులో మోహనమ్మ అప్పీలు A. S. 367/48 కేసు గూడా ఉపసంహరించబడ్డది.

3 తేది మోహనమ్మ మద్రాసునుండి రావడం, అమెదావద్దౌ శ్రీనివాసులురెడ్డి మోహనమ్మ పెండ్లిచేసుకొనుటకు జిల్లాజడ్జిని అనుమతికోరడం, శ్రీనివాసులురెడ్డిని, మోహనమ్మదంపతులను అప్పుడే ఛేంబర్‌లో విచారించి వివాహంచేసుకోడానికి అనుమతి యివ్వడం శీఘ్రంమీద జరిగిపోయింది.

• • •

ఈమర్య అత్తివరపు వెంకటరామిరెడ్డిగారికి. ఆయనకుమారుడైన యీ పెళ్లికొడుక్కు నిప్పుగా వుప్పుగావుండినది. 3 సాయంత్రం పెద్దమనుష్యులరోగూడా పెళ్ళికొడుకుపెళ్ళి తండ్రిని తీసుకుని వేడారు.

ఇక వెంకటా్రమిరెడ్డి స్వభావం మీకుతెలుసుగదా! పుళ్ళిపళ్ళిలైన తతిలమే తండ్రివ్రిన్నహృదయంతో ఈరాత్రికే వివాహప్రయత్నమంతా వాయువేగ మనోవేగాల్తోచేశారు రాత్రి 7-30 గంటలకు లగ్నం కుదుర్చుకోడం, 9-30 గం.లకు పెళ్ళిజరిగిపోవడం అయిపోయింది. బంధుమిత్రాదివర్గాన్నంతా కార్లమీదనే వడిపారు. టకులాలో ఒకటి. అరా తప్పితేయినా రావలసిన పెద్దమనుష్యులంతా వచ్చారు. వివాహసమయంలో యిదేమిటి యీమళ్ళీపెళ్ళి అని కాటోలు వధూవరులు నవ్వుకొంటుండినారు. 48 గం. వ్యవధిలో రాజీలుకుదిరిపోవడం కేసులుఉపసంహారించుకోవడం, మళ్ళీ పెళ్ళికి కోర్టుఅనుమతి పొందడం, తండ్రికొడుకు మధ్య కీచులాట సమసిపోవడం. పాత వధూవరులకు కొత్త పెళ్ళిజరగడం, ఈశ్వరుడు గ్రహించడం, ఆబాలగోపాలం సంతసించడం, దేవతలు పుష్పవృష్టికురిపించడం, ఒక్కచ్చటిలో జరిగిపోయింది.

• • •

పెళ్ళికొడుకుబోయి మళ్ళీ పెళ్ళికిరావలసినది మోపూరు ముద్దుకృష్ణారెడ్డిగారిని చేతులుపట్టుకొని బ్రతిమాలితే తాను తన పక్షంవారురాకుండానే మొగినారు. విశాలహృదయులైనవారు తాము రాకపోయినా పెళ్ళిమోజరిగిపోయింది! "మాటనిలుస్తుంది. పూట గడుస్తుంది"

• • •



అత్తివరపు వెంకటదశరథరామిరెడ్డి, మోహనమ్మ గారలకు చిరతానూరులో గాంధర్వ వివాహం 6—3—47
నెల్లూరులో రిజిస్టర్ వివాహం 3—11—48

"మోహనమ్మస్థిరత, ముందుయుగాలలో
బాలికలకు సుగుణ పాఠమగుత
బహుళభార్యపిచ్చి మగవారి కణగుత
విశ్వదాభివేమ, వినరరామ."

ఈ అకస్మాత్తుపెళ్ళికి ఏమికారణం?— కాశేశ్వరరావుగారి బహుభార్యానిషేధశాసనం రాత్రికిరాత్రి అమలుజరగడానికి వరిగిస్తుండడం, పెళ్ళికొడుకు పెద్దభార్య వ్రాసిన వేదనలోవున్నందున వ్రాసిన యించిన మొతం పుట్టుకుందా అభ్యంతరం కదుపుతుందేమోననే భయమొకటుందుట. ఈకారణాల్తో ఇంత వేగంగా జరుగవలసివచ్చింది.

• • •

ఈరాజీకి సూత్రధారులు, కారణకర్తలు, కార్యచతురులు, కార్యధురంధరులైన పానెకొమ్ము మాలకొండారెడ్డి, ఈపూరు బలరామరెడ్డిగార్లను ఎంతైనా అభినందించవలసివున్నది.

• • •

సూత్రధారుడు మాలకొండారెడ్డి, ముహూర్త నిర్ణయసిద్ధాంతి బొన్నలగడ్డ పంతులు, దంతభగ్న నారసింహపారోహితుడు యీముగ్గురు కవిగిరి వాయాకావారుకావడం ఒకవిశేషం.

• • •

తేది, తిథులగూర్చి:— 3 తేది, 3 వతిథి. యివి రెండునికమైలపకారానికి బదులు వుపకారంచేసినవి. ఈశ్వరాజ్ఞయితే దుష్టశక్తులన్నీ సుశక్తులవుతవి. ఈ 3 తేది మోహనమ్మజీవితంలో శేష్ఠమైనదినంగా పరిణమించడంగూడా ఒకవిశేషం.

• • •

ఈవివాహమైన రెండుఘంటలకే మోహనమ్మ చదివిన్నీ. పెండ్లికొడుకు పెద్దభార్యహూ ఆయిన శకుంతలమ్మకు సుఖప్రసవం, పుత్రోదయంఅయింది. అంటే కేసులుపసంహారణ, వివాహానుమతి, మళ్ళీ పెళ్ళి, పుత్రోదయంయివన్నీ ఈ బధదినలోనే జరిగిపోవడంగూడా పెండ్లికొడుక్కు ఒకవిశేషమే!

• • •

పెళ్ళికొడుకు ఉమ్మడి కుటుంబంలో భాగంపడదలుచున్నా రేపు యీయనకుమారుడొచ్చి ఏంటారో! వాగతిఅని అడిగే శుభముహూర్తంగూడా యీతేదినే ప్రాదుర్భావమయింది.

• • •

మోహనమ్మ పెండ్లయినతర్వాత ఈపెళ్ళికొడుకు పెద్దభార్యతో ఎక్కువసుకూలంగావుండడం. ఇద్దరు భార్యలు ఒకరొక్కరు ప్రేమించుకోడం, భర్తకు అవకొస్తే తనద్రవ్యాన్ని 20 వేలు పెద్దభార్యయివ్వడం యివన్నీగూడా యిందులోవిశేషాలే!

• • •

పెళ్ళికొడుకు కుటుంబంలో భాగం వదలుకొన్న తర్వాత, తండ్రిగూడా చెయ్యివిడిచిన తర్వాత, రాజీ ఖర్మకాండకు సహాయపడి, 60 వేలకు హామీయిచ్చి పెళ్ళికొడుకును గట్టెక్కిచ్చిన పినతండ్రి అత్తివరపు సుబ్బారెడ్డిగారి ఔదార్యంగూడా ఒక విశేషమే!

• • •

జరిగిందేదో జరిగిపోయింది. ముగ్గురు అక్కచెల్లెండ్రు, ముగ్గురు వ్రద్ధకులుమమేకంగావుండి దేశకళ్యాణానికి స్త్రీజాభ్యుదయానికి సహాయపడితే అది సార్థకమనిపించుకొంటుంది. ఇందుకు ఔదార్యం, విశాలహృదయం, ముందుచూపు, దేశకాలపాత్రులు గుర్తెరుగుట అవసరం.

• • •

మాఅభ్యర్థన:- వెనక అత్తివరపు వెంకటామిరెడ్డి భాతివ్రిన క్రింద 10 వేలు కస్తూరిదేవి విద్యాలయమునకు ఇవ్వమని సౌందర్యమ్మపక్షం వారుకోరడం వుత్తమపద్ధతేనని హర్షించాం. ఈనాడు 14 వేలు యీపాంయలు అపరాధంక్రింద వసూలుచేస్తున్నారుగదా. అదైనా కస్తూరిదేవి విద్యాలయానికివ్వమని వినయపూర్వకంగా అడుగుతున్నాం. ముద్దుకృష్ణారెడ్డి అండ్ సన్సువారు ఇందుకు వ్రిసన్నహృదయులగుదురు గాక!

• • •

అప్పుడు ధనంకోసం కాదు, విల్లకోసం అన్నారే. యిప్పుడు దేనికోసమని లోకం అన్వయించుకోవలని వుంటుందో ధర్మజ్ఞులైన పెద్దల విమర్శకు వదిలిపెడుతున్నా

ఈ పురాణదంపతులైన నూతనదంపతులు యీ శుభసమయమున ఏ కొద్దిపాటి విరాళమైనా శ్రీ కస్తూరివిద్యాలయానికి యివ్వమని గూడా అభ్యర్థిస్తున్నాం.

• • •


## చంద్రభవన్ ★

మేము ట్రంకురోడ్డులో క్రొత్తగా ఒకశాల స్థాపించినాము—
అది నవీనాలంకరణ, అధునిక పరికర శోభితము—
అందు అన్నిపదార్థములు పరిశుద్ధమైన నేతితో చేయబడునవే!
రుచి, శుచిలో మాకే అగ్రతాంబూలం—
డిన్నరుపార్టీలు, టీపార్టీలు, అత్యంత ప్రశస్తంగా ఏర్పాట్లు చేయబడును.
మా యాతిథ్యం స్వీకరించి మమ్మాదరించ ప్రార్థన.

—సుబ్రహ్మణ్యయ్యర్.
ప్రొప్రైటరు.


కాలం వ్యతిరేకించినా, స్వజనం ద్వేషించినా, అధికారవర్గం విరోధించినా, గ్రహచారం వక్రించినా స్వార్థపరులు బోధించినా చలించకుండా తదేకధ్యాన నిష్ఠాగరిష్ఠురాలై ఏకమనస్కతో వుండి హిందూవంశపు అధిక్యాన్ని నిలిపి స్త్రీలోక గౌరవాన్ని యినుమడింపచేసిన మోహనమ్మకివే మా అభినందనాలు.

వధూవరులకు భగవంతుడు మంగళాశీర్వాదాలొసంగి రక్షించుగాక. సర్వేజనా సుఖినోభవంతు.

## నెల్లూరు వర్తమానాలు

### టెక్స్‌టైల్

హోల్‌సేల్, చిల్లర దుకాణాలలిస్టు ప్రకటించారు. సంహారిచ్చిన రావనవర్తకులకూ అసంతృప్తి. జిల్లా నాయకులకూ అతృప్తి. వర్తకుల్క వెదవిపరుపుగా వుంది. ఒకదారి, తెన్నులేకుండా నిర్ణయంజరిగింది. ఒక్కొక్క తాలూకాలో ఒకటికిరెండు హోల్‌సేల్ వ్యక్తుల కవకాశమివ్వడం, కొన్ని తాలూకాలకు బొత్తుగా హోల్‌సేల్‌డిపో లేకుండాచెయ్యడం, కొన్ని ముఖ్య సెంటర్లలో చిల్లర దుకాణాలుగూడా లేకుండా చెయ్యడం, ఆ తాలూకాకు సంబంధించనివారికి అవకాశమివ్వడం, తప్పుచేసిన ఘనులకుగూడా తిరుగా తప్పుచేయడానికి అవకాశమిచ్చారా అన్నట్లు సెలెక్టు చెయ్యడం జరిగింది. ఇవన్నీచూస్తే యీ బురదలో దిగకుండా గట్టున కూర్చునివున్న వెంకటనారాయణరెడ్డిగారి నిర్ణయమే చివరకు ఉత్తమమనిపించింది. వివరాలు వచ్చేవారం.


నేడే రండి! ★ చూడండి!!

— విశాలాంధ్ర —

శిమెంటుశిల్పశాల

(టౌనుహాలు ఎదురుగా)

యమున బిల్డింగ్సు — ట్రంకరోడ్డు — నెల్లూరు.

యిచ్చట పలురకముల శిమెంటువిగ్రహములు. సాయిబాబా - బాపూజీ మొదలగు 12 బొమ్మలు ప్రదర్శనమునకు సిద్ధముగాయున్నవి. సదరు శిల్పశాలలో అన్నిరకముల శిమెంటు విగ్రహములు కోరిన రీతిగా ఆర్డర్లమీద తయారుచేయబడును.

—: నిర్మాతలు :—
సి. యస్. కనకయ్యవారు,
యర్లవారిపేట—నెల్లూరు.

## కొత్త కాఫీహోటల్ ★

అన్ని ఫలహారములు అప్పుడు అక్కడనే వెన్నకాచిన నేతితో తయార్!

నెల్లూరు ట్రంకురోడ్డులో

12—11—48 శుక్రవారం

ఉదయం 5 గం॥కు ప్రారంభం

★ ★ ★

※ కనకదుర్గావిలాస్ ※

(సున్నారు కృష్ణరావుగారి బిల్డింగులో)

ట్రంకురోడ్డు — నెల్లూరు

గుంటూరు
ప్రిన్సిపల్ స్మాల్‌కాజు జెడ్జికోర్టులో.
S. C. No. 522 of 48
The Indian House of Industries Ltd., Guntur. —వాది.
M. అనదుల్లాహుశ్శేన్ నగైరా —ప్రతివాదులు.
వాది యీ నెంబరు ప్రతివాదులమీద దావా దాఖలు చేసి దావానోటీసులు పంపగా 3-వ ప్రతివాది నోటీసులు తీసుకొనందున నోటీసు & పబ్లికేషన్ నిమిత్తం తే 25-11-48 దికి వాయిదా వేసినారు. మీకు ఆక్షేపణయున్నయెడల వాయిదారోజు కోర్టుకుహాజరై తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు విచారించి డిక్రియియ్యబడును.
కోట వెంకటేశ్వర్లు, వాదితరపుప్లీడరు.


# హెచ్చరిక

★

రాపూరుతాలూకా తోగిపల్లికోట్రియమ్ము యీ క్రింద సంతకముచేసిన రైతులు యిందుమూలకముగా తెలియచేయడమేమనగా:—కనుపూరు గ్రామకాపురస్తుడు అయిన తిర్దయ్యగారి అల్లుడైన బాలు వెంకయ్యగారు మమ్ము ఓటర్లుగా చేర్పుటకు తిర్దయ్యగారు వద్ద కాగితముమీద వేలుముద్రలు వేయించుకొని తెమ్మన్నారని వేలుముద్రలు వేయించుకొనిపోయినారు. యిటీవల విచారించగా మమ్ములను బాధించుటకుగా మోసము చేసినట్లు తెలిసినదిగాన — సదరు ముద్రవేసియున్న కాగితాలు దేనికి వుపయోగించకూడదని - అవి చెల్లవని వెల్లడిచేయడమైనది—

పల్లావు రోశయ్య — మేకల రామయ్యనాయుడు — వేమసాని వెంకటసుబ్బయ్యనాయుడు.

— శ్వాసాంతక —
ఉబ్బసమును 24 గంటలలో తగ్గించి పరిపూర్ణ నివారణచేయగలదు. సీసా రు 12-0-0 లు
స్పెరింటోరియాక్యూర్
ధాతుప్రవమును నిలిపి ఇంద్రియపుష్టినిచ్చును- నపుంసకత్వమును - నరముల దౌర్బల్యమును ముఖ్యముగా బోగొట్టును- 100 మాత్రలు రు 5-0-0 లు
డా॥ దేహారం రామబ్రహ్మశాస్త్రి.
కావేపల్లి — వింజమూరుపోస్టు — నెల్లూరుజిల్లా.



మంచి రంగుతో ధారాళముగా
ప్రవహిస్తుంది-
నేడే వాడిచూడండి
అన్ని షాపులలో దొరుకును.

# జమీందారీ రద్దు శాసనం

## వెంటనే అములుజరిగి తీరుతుంది

"నిటలాక్షుండిదె యెత్తివచ్చెననరానీ, సుబ్బరాయన్ మహా
ఘటికుండై తనవాక్ప్రమత్కృతితొ మోకారించనీ, మీర్జపూర్
పటుమూర్ఖత్వముజూపనీ, మనదుపార్టీ విశ్వనాథంబె సం
కటపెట్టన్ తలపోయనీ, కుటిలప్రజ్ఞాశాలి వర్ధాఖ్యుడే
మటుమాయల్ పచరించనీ, కడకు ఘూమ్యాకౌశంబు లేకంబులై.
అటుసూర్యం డిటుబొడ్చినన్, నిలువదయ్యా రద్దుబిల్ యింకనున్"

ఈశాసనం అదిలోనే ఆగిపోతుందన్నారు. తర్వాత యినాముల అర్ధంతులో ఆగిపోతుందన్నారు. ఏమ్మట నైజాం ఉపద్రవంతో ఆగిపోతుందన్నారు. పిదప అధికచలామణీ అర్ధంతో ఆగిపోతుందన్నారు. తదనంతరం కేంద్రప్రభుత్వ సలహాతో ఆగిపోతుందన్నారు.

కాని కొన్నిలోపాలున్నా బిల్లేమో శాసనసభలో ఆమోదించబడింది. నవంబరు సెషన్‌లో కౌన్సిలులో గూడా ప్యాసై, డిసెంబరులో గవర్నరు. గవర్నర్ జనరల్ ఆమోదంపొందినట్లయితే 1949 జనవరిలో అములుకువస్తుంది.

యెన్ని అత్యంతరాలువచ్చినా మన మద్రాసుప్రభుత్వమాత్రం మాటలతైనా ఆరుమార్లైనా యీశాసనం అములుజరిపి తీరుతామనే పట్టుదలలోవుంది.

....తేది భారత ఆర్థికమంత్రి అధ్యక్షాన అన్ని రాష్ట్రాల ఆర్థికమంత్రులు ఢిల్లీలో సమావేశమై ఆర్థిక విషయాలమీద సమాలోచనలు జరిపారు. దానిలో—

జమీందారీ శాసనాలు అములు జరుపుటకే తీర్మానించినారు. అయితే ఇన్‌ప్లేషన్ బాధకోసరం, పరిహారం మొత్తం మాత్రం ధనరూపంగాగాని, యిప్పుడంతే అప్పుడు మార్చుకునే బాండ్లరూపంగాగాని యివ్వరాదని, కాలపరిమితిగల బాండ్లరూపేణా పరిహారం యివ్వాలనీ తీర్మానించారు.

మద్రాసుప్రభుత్వం ప్రకటమాన్నుంచి యేఅభిప్రాయంలోనే వుండిందో అదే చివరకు ఏర్పడ్డది. మన ఆర్థికపరిస్థితులబట్టి మొదటనుండిగూడా జమీందార్లకిచ్చే పరిహారం వాయిదాపత్రాలరూపేణా యివ్వవలెననే వుండినాడు. ఈమధ్య హైకమాండు కొంత మొత్తం ముందుచేతులలో పెట్టాలె అన్నప్పుడున్నూ కేంద్రప్రభుత్వం దీనికిగా మేమేమిగ్రాంటు యివ్వము. జమీందారీశాసనం- త్రోసుకు అర్ధమంటలిని పెట్టమని చెప్పినప్పుడున్నూ, ఏమాత్రం సలహాదానికి వీలులేదు ఏమైనాగానీ మాకున్న దస్తురోమంతే నడుపుకుంటామని మన ప్రభుత్వం గట్టిగా చెప్పివేసింది.

కాని పైఢిల్లీ తీర్మానంతో యీచిక్కులుగూడా విడబడి పోయినవి. ఇక హైకమాండు ఘోషింపుకుగాని. కేంద్రప్రభుత్వపు అడ్డంకులుగాని అవకాశం లేదు. కావున యీజమీందారీ శాసనం వెంటనే అములు జరిగితీరుతుంది.

త్రిమేగాని ఆనలు పరిహారం యిచ్చేసమస్య 1 సంవత్సరానికిగాని తేలదు. సర్వసెటిల్‌మెంటు అయినతర్వాత. 'మాగోరు అమ్మా అన్నవాటి సంగతి'. నందోరాజ్యం భవిష్యతి. అప్పటికి యీ ప్రభుత్వమావుండదు వైద్యనాథయ్యర్. విశ్వనాథయ్యరు. వరదాచారయ్యరూ యీలాటి పుద్యురకం శాసనసభ్యులూ వుండరు. జైహింద్.

# రైతు పంచాంగం

—: నవంబరునెల దేశకాలస్థితులు :—

కార్తీకమాసము = యీమాసమున వ్యాప్తివృష్టియుండును. నవంబరునెలలో 5. 12. 19. 26. 30 తేదులందు వర్షములు — ధనస్సునకు జగురు స్థితులయందు బుధస్థితి యీమాసమునందు అయిదు మంగళవారములు అమావాస్య మంగళవారయోగము = శ్లో = రాజ్యభ్రంశో రాజయుద్ధం క్లేశానాంచ ప్రవర్తనం శవమాలోల్ప వృష్టిశ్చ యత్ర్యావ్యక్ర స్వరూమితే = అను ప్రమాణము ననుసరించి = జలకల్లోలములు = దుర్భిక్ష = రోగభయములు = రాజులు రాజ్యభ్రష్టులగుట = ఉపహతములు కలుగ చేయును— నవంబరు 8—25 యందు గ్రహమాలికాయోగములు గలవు— నవంబరు తే 5 దీ తెల్లవారుజామున గం 5—6 నిలకు వికాఖకార్తె ప్రవేశం. గాలి = అఖండవృష్టి —

నవంబరు 228 సర్వధారి కార్తీక శుద్ధ బ 7లు
6 శని. పంచమి ఉదయం గం 6—27 వివరకు
7 ఆది. షష్ఠి. పగలు గం 7—50 వివరకు
8 సోమ. సప్తమి. పగలు గం 9—14 వివరకు
9 మంగళ. అష్టమి. పగలు గం 11-23వివరకు
10 బుధ. నవమి. పగలు గం 1—56 వివరకు
11 గురు దశమి. సాయంత్రం గం 4-31 వివరకు
12 శుక్ర. ఏకాదశి. సా॥ గం 6—55 వివరకు

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

## 'డాన్' దుష్టబుద్ధి
## సింధుప్రభుత్వవిమర్శ

'డాన్' దుష్టప్రచారాన్నిగూర్చి 'మా పాకిస్థాన్ బాబుద్వారా చాలావినివుంటారు. అదిప్రతివిత్యమూ భారతదేశంపై, భారతనాయకులపై కావించే విషప్రచారానికి అంతులేదు. హిందువులపై, ముఖ్యంగా పాకిస్థాన్‌లో మిగిలివున్న అకొద్దిమంది హిందువులపై ఆరిపేసే అభాండాలు, వారిపైకి ప్రభుత్వాన్ని పునికొల్పుటకు అదిఅల్లే కల్పితకథనాలకు అవధిలేకుండా వున్నది. ఈమధ్య సింధులో ఒక హిందువును పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించేటప్పటికి ఆప్రభుత్వంపై యీపత్రిక అగ్రహం వెళ్ళకోసింది. ఆప్రభుత్వానికి ఒక్లమందింది. దానిని విమర్శిస్తూ "అల్పసంఖ్యాకులను న్యాయంగానేగాక, వుదారంగా చూడాలనేది పాకిస్థాన్‌ప్రభుత్వ సిద్ధాంతమైవున్నది. దీన్ని క్వాయిదేఆజాం ఆకించారు ఇప్పటిగవర్నర్ జనరల్ మొన్ననే పునరుద్ఘాటించారు. వున్న ఎవిమిదిలో ఒకస్థానానికి, అధికారి హిందువుచే భర్తీచేయబడ్డ యీస్థానంలో ఒక హిందువును నియమించడాన్ని విమర్శించడం అక్రమంఅని సింధుప్రభుత్వం ప్రకటించింది.

అనంతరకోటి నీద విమర్శలకంతా పూరటుంది. దీన్ని విమర్శించడంలో, యీపత్రికటవ చిత్తశుద్ధితో చేసిందని ఎవ్వరూనమ్మరుగాని, పాకిస్థాన్ పత్రికల విపరీతవ్యాప్రవారానికి దీన్నొక మచ్చుతునకగా గ్రహిస్తారు.

నెల్లూరుతాలూకా
రైతుల సమావేశము

ఇందుకూరుపేటలో
7—11—48 తేది మ॥ 1 గం॥కు

నెల్లూరుతాలూకాలో ఉన్న కాలువలయొక్క - చెరువులయొక్క - కొంతంకు - వాటి ఆయకట్టులో ఉండే సాగుబడికి సంబంధము లేకుండ సుమారు 30 సంవత్సరముల క్రిందటి యేర్పాట్లే ఇప్పుడుకూడ అమల్లో ఉన్నందున నీటిపారుదల యిబ్బందులు కలుగుచున్నవి. వీటిని రీమాడెల్ చేయుటకు చీఫ్ ఇంజనీరుగారిని 1 సం॥రం క్రిందట కోరియుంటిని. దీనిని సర్కారువారు ఆమోదించి ఒక సబ్ డివిజనును ఏర్పరచినారు. వెంటనే పని ప్రారంభం కాగలదు. యీలోగా మనము 7-వ తేది సమావేశమై సంప్రదించు ఇయ్యవలెను. రీమాడెల్ చేయుటకై 10 లక్షలకు పైన ఖర్చుఅగును. ప్రతి ఊరినుండి ప్రతినిధులు పై సభకు రాగోరెదను.

పెన్నేలకంటి రాఘవయ్య,
శాసనసభ్యుడు.

## అఖిల భారతీయ ఆదిమజాతి సేవక సంఘము

ఈసంఘాన్ని ఈదేశమందుండే 2½కోట్ల ఆదిమవాసుల (అనగా కోయ, యానాది, ఎరుకల, బైగా, గోండ్, ఖోండ్, నాగా, సంతాల్ మొదలగు అనేక జాతుల) అభివృద్ధికై పాటుపడుటకు 25—10—48 తేదీన శ్రీ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతన స్థాపించబడినది.

దీనికి శ్రీ ఠక్కరబాపాగారు గుహగారు ఉపాధ్యక్షులు. లక్ష్మీదాస్ శ్రీకంత, పెన్నేలకంటి రాఘవయ్యగార్లు కార్యదర్శులు. బొంబాయి ప్రధానమంత్రి ఖేర్‌గారు ఒరిస్సామంత్రి రాధాకృష్ణబోసు, అస్సాం ఆదిమజాతి మంత్రి ఓమియోకాంతదర్, హృదయనాథ్ కుంజ్రుగార్లు వర్కింగుకమిటీలో వున్నారు. 6 కోట్ల రూపాయలను గాంధి స్మారకనిధినుండి ఈసభకు ఇచ్చెదరు. కార్యాలయము ఢిల్లీ. తెలుగు యానాది ప్రతినిధులు 8 గురు హాజరై యుండిరి.

## గూడూరుసంగతులు

★

గూడూరు ఫలానా ఆఫీసులో ఆయనకు ఆ పయస్సులో ఎందుకంత అంతరాపత్రియో! లెక్కకు రూపాయల తప్పిన మొత్తముకాబట్టి ఎంత.క్రిందకూరా దనుకోండి. అయినా నీచముగదా? పైగా పెద్దోయలనూ వాపస్లు దివ్యమెత్తుతుంటారు. అదెందుకో?

• • •

అనువత్రిలో మందులునచే బొత్తుగాలేవనుకోండి. మందులే లేనప్పుడు నౌకర్లకుజీతాలు దండగే మోసమనుకొంటూ ఈరోజుల్లో — పైగా ప్రజాప్రభుత్వాలున్న ఈరోజుల్లో అనువత్రుల యేగతిలో వున్నవో చూడండి. మొన్న చిల్లకూరు శ్రీ అనువత్రిపదకలో రెండుతేళ్ళుండి కుట్టినందున మరణించింది. విచారించే దిక్కున్నదా?

• • •

యిప్పుడు రామయ్యనాయుడుగారు రంగుమార్చారు - కారణం?

కృష్ణాటూరింగ్‌టాకీసువాండ్లు పంయావిన్నకొట్టారు — వేసబడా?

అరయిది పెద్ద న్యూసెన్సుగావున్నది—పారలక్ష్మీకే తెలుస్తుంది.

• • •

కాయాకాపీను పెద్దోమాత్రమైలను ఎవరో అధికారి పగలే పోతూ—పోతూ పట్టుకెళ్ళారటనే! ల అధికారి ఎవరండీ? ఘరకాబోర్!! —బనీవాలా.

—హిందుస్థాన్—
ఐడియల్ ఇన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్.
మచిలీపట్టణము
ఆంధ్రదేశములో స్థాపించబడి ఆంధ్రులచే
జయప్రదముగా నడిపించబడుచున్న ఆంధ్రసంస్థ.
అన్నిరకములైన జీవితభీమాపట్టాలు జారీచేయబడును
పట్టాదారుల శ్రేయస్సు గమనించిచేసిన పట్టాషరతులు
ఏజెంట్లకు: ప్రత్యేక శాశ్వత రెన్యూయల్ కమీషన్.,
నెల్లూరుజిల్లాలో ఏజెంట్లుగాపనిచేయగోరువారు శ్రీ కె. సీతారామరెడ్డిగారు—ఆర్గనైజరు—మత్తుకూరుపోస్టు—నెల్లూరుజిల్లాకుగాని, బందరులోని ప్రధానకార్యాలయమునకుగాని వ్రాయవలెను.
—భట్లపెనుమర్తి రామకృష్ణరావు, బి. ఎ. జనరలుమేనేజరు.

## కోటలో ఆకాశరామన్న

మాపూర్లో ఆకాశరాయన్న అర్జీలు తయారుచేసే ఫ్యాక్టరీ ఒకటిస్థాపించారు కొడవలూరు మాదిరి. "అప్రైజ్ జాగ్రిత జాగ్రితః". —పౌరుడు.

## అల్లూర్లో డాక్టర్లేడా?

హిందూదేశంలో యింత పెద్ద పల్లెటూరు లేదని పెర్కొనిపోయింది. ఇద్దరుభారత శాసనసభ్యులను, ఒకమద్రాసు శాసనసభ్యుణ్ణి ప్రసవించింది.

గాంధీ అహింసాగ్నిచే ఒక హరిన్ స్టేషన్నుగూడా తగులబెట్టింది.

"తలలోనై ననులేదురా
నరమరేః కాపట్యమన్నా
తదీయులలోనై ననులేదురా
కటువచస్సో నాల్కాకుఖరాదురా"

అని వేదం వెంకటరాయశాస్త్రిగారిచే ప్రశంసింపబడింది.

అవరదర్మరాజని అన్నిపక్షంచేత పొగడ్తగన్న జిల్లాబోర్డుప్రెసిడెంటు గోయిలదన్నను పీక్కొరింది.

నేడు అప్పోనప్పోతేని కాంగ్రెస్ పోటీనంస్థాన్ని పెట్టి నాల్గుదిక్కులా కాంగ్రెస్‌దీపాలు వెలిగిస్తున్నా నవి మురిసిపొయ్యే ఆంధ్రకాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభ్యుని పాదధూళిచే పవిత్రీభూతమైంది.

అట్టి అల్లూరుగ్రామంలో నేడు స్వంతడాక్టరులేక అప్పుడప్పుడూ కావలిడాక్టర్ను అరువుదెచ్చుకొనే దౌర్భాగ్యంపట్టింది. దొరా! అల్లూరు పురవంకదా.

## కలువాయి 'అగరజము'

గుడ్డలపైపెన్నుకు ముడుపులు. నూలుపైపెన్నుకు విలువలేదొపెళ్ళవి. యిద్దరుఢీలర్లు ముడుపులతో మొగ్గరుగాని. విలువలేదొపెళ్ళకు నెగ్గలేకపొయ్యారని. వచ్చిన కోటాలోకోరువాళ్ల టవల్సు, బ్లాంకెట్సు పోటీపెట్టి అమ్మించుటలో చెప్పినవాళ్ళ వుద్దేశ్యమేమని. చెప్పినవాళ్ళ సిఫార్సుచేసినవాళ్ళనే పైపెన్నుయిస్తారనిచెప్పగా తనమొనయింకా ఎంత అరగపిస్తారోనని ఆకాశరామన్నలేఖనిద్వారా ఒక 'అరగజము' తనభయాన్ని ప్రకటిస్తున్నది. ఓ అరగజమా! ధైర్యంలేని నిమ్ము అడిచేపడుట, అభియనదే పెద్దమనిషేనరో ఓజన్ను రూపంలో బయటబడమను చేవ్రాళ్ళులేకుండా వార్తలు వ్రాస్తే ప్రకటింపరని ఆపెద్దమనిషికి బుద్ధిచెప్పు.

## మోపాడు ధాన్యం

చేవ్రాలుగాని. సవాతిగాని లేని కార్డులో ఆరునెలల క్రితం పట్టుబడిన ధాన్యాన్నిగూర్చి ఒకటిపోర్లు. ఇలాటి వి ప్రకటించబడవు. —సంపాదకుడు

## రాయవరం చెరువు

మాది వెంకటగిరి గుడ్డిదివాడంలోని ఒకపల్లె. మా చెరువునిర్మాణం ఏ హం శాశ్వతయుగారంభంలో జరిగివుంటుంది. కలియుగాంతంగా వస్తున్నా దాగు ఎదే అదృష్టంవున్నట్టులేదు. నోరులేని రైతులమీదకు దండకవన్నులు వసూలుచేయను రాతిగుండె ఏ సేటు వుద్యోగులు చొక్కా చెంగబట్టుకొని పరుగిస్తారు! చెరువు దాగుచేయించేందుకు యీమధ్య కట్టపైన బంకమన్నుపోసి ఒకిపుద్యం గట్టుతున్నారు. వర్షమొస్తె కట్టమీదకు మనిషిపోతే చెర్లోనో, యివతల్నో పడటంమాత్రం జరుగుతున్నది.

రైతుల గోడువినిపించిన దిక్కుమాలిన దొంతనం ఎంతకాలముంటుంది?

—లక్కాకుల వెంకటసుబ్బయ్య.

## కృష్ణాపట్నం దేముడు

కట్టుకొనుటకు గుడ్డకుగూడా గతిలేదని హరి, తనశరీరాన్ని గబ్బిలముల కళ్ళలంతో నింపే అమాయక అర్చకుని అర్చనమనుగూర్చి హారదు తమకు కలిగిన దైన్యస్థితినిగూర్చి దేవతలతో చెప్పివింపిమ్మంటగా నారువినబడింది. మా ధర్మకర్తలకు వినబడలేదేమో! —పౌరుడు.

## తర్లపాడు బియ్యం

మా స్టోరులోని తేరు ఎనిమిదనాలు బెట్టిందేకొంపరు. ఆ మూర్ఖపుతేరుతో అవిరాక్ సప్లయిఆఫీసరు మాత్రం ఏమిచేస్తారులెండి! టి. ఎన్. ఓ. గారైనా అలేదను మందలించగలరా? —వీరేశలింగం

## వర్ధినేనిపాళెం పోస్టాఫీసు

పోస్టాఫీసుపెట్టి 12 సంవత్సరాలైనా యీనాటికీ నొస్టుమెనారేదు. దుబ్బప్రక్కలంగ్రామాంవారిలవస్త్ర చెప్పనలవిగాకున్నది. పోస్టుమాస్టర్ను అడిగితే పైవారికి దయరాలేదంటారు. ఇన్‌స్పెక్టరుగారు కొంత దయను ప్రసాదిస్తే కృతజ్ఞులం.

—పి. యల్. నారాయణరావు.




## ఉదయగిరి కరువులు

"మీకోటా అంతా అయిపోయింది" ఇది మా కరువుంకథ కావలిస్తే గువ్వడి మజరాగ్రామం రైతులనడిగి తెలుసుకోండి. —ఒకరైతు.

## వరగలి పంతులు

పాఠశాల వుపాధ్యాయుడు చదువు చెప్పడంలేదని ప్రచారంచేసి ధర్మసంస్థల నాశనం చేసేబదులు. లోటుపాట్లుంటే ముఖాముఖి చర్చించి సరిదిద్దుకోటం బాగుంటుందని గ్రామస్తులకు నావిజ్ఞాపన.

—వి. కొండమార్యులు.

## సోమరాజపల్లె (కందుకూరు తా॥)

మాగుడ్డంటీలరు సత్యనారాయణ గతనెల 20 తేదిన్ను ఒకబెడ్‌షీట్‌కొరకు గంటలపర్యంతం కూర్చోబెట్టి, నాకివ్వకుండా, వారివీరిపేర్లువ్రాసి, అఖరున అయిపోయిందని మొహెయ్యిచూపాడు. గుడ్డలకం ట్రోలుపేరుతో జరుగుతున్న యీ బహిరంగదోపిడిని అధికార్లు గమనిస్తారా?

—జి. ప్రియానందరావు టీచరు.

## సంతబొమ్మాళి (విశాఖ జిల్లా)

20 తేది చేనేతకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది.

400 మగ్గాలున్న సంఘకోశాధికారి కొన్న చిన్నన్నడుగారిపేర సీమనూలుపై పెన్నుయిచ్చి చేనేతపారిశ్రామికులకు తోడ్పడాలని, టెక్కలితాలూకా రామరావల్లె కోఆపరేటివ్‌సొసైటీసభ్యులు సంతబొమ్మాళి చేనేత పారిశ్రామికుల యిండ్లలో విర్భాగంగాదూరి లంచాలాసించడాన్ని విరసిస్తూ తీర్మానించారు.

—ఓ. వి.

## పురుషోత్తమపురం

సువాజీ పుప్పకంపెనీ రైతుసంఘ అత్యవసర సమావేశం 24 తేది జగన్నాధరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

1947—48 పుప్పుసీజను పంటకుదివరం ధర వెంటనే పరిష్కారంచేసి, హామ్మా పుప్పకంపెనీలు రైతాంగానికి లభించు కుదివరంధర వెంటనే ఇప్పించుటకు గంజాం కలెక్టరుతో సంభాషించవలసిందిగా గంజాంజిల్లా కాంగ్రెస్ సంఘాన్ని కోరుతూ, రైతులపై యీషుగుసాహెబు దౌర్జన్యాలు మితిమీరుతున్నందున ప్రభుత్వం తగినచర్యతీసుకోవాలనికోరుతూ తీర్మానించారు. —ఓ. వి.

—

(2 వ పేజీ కొరవ)

పోలికేక" అన్నపుస్తకము అరంగములో దేనికీఅందదు. ఇది కొద్దిరోజులలోనే సిద్ధముకాబోతున్నది. "జాతీయపోరాట స్వరూపము". "రైతులు-కమ్యూనిస్టులు", విద్యార్థులు-జాతీయపోరాటము". "రైతుకూలి ప్రజారాజ్యం". "పాకిస్థాన్" యిత్యాది అనేక గ్రంధములు రచించి రాజకీయార్థిక విజ్ఞానవ్యాప్తికి విపులముగా తోడ్పడుతున్నారు. ఆంగ్లములోనున్న వీరి ఉత్తమరచనలు శీఘ్రకాలంలో ఆంధ్రీకరింపబడితే అంధ్రులందరికి అందుబాటులోవుంటాయి.

ఇట్టి ఆదర్శ మహనీయుని జన్మదినము ఒక్క ఆంధ్రావని, భారతదేశానికేకాకుండా ప్రపంచరైతాంగానికంతా పర్వదినమే. ఇట్టి మహత్తరకృషి లేకపోతే కమ్యూనిస్టులు కావాలంటున్న పారిశ్రామిక కార్మికవర్గాధిక్యత వ్యాపించిపోతుంది. సుస్థిర వర్గ సామరస్యతద్వారా నిజమైన రైతు కూలి ప్రజారాజ్య నిర్మాణానికి కంకణంకట్టి వరా ప్రజాక్షేమాన్నే ఆకాంక్షించే ఆదర్శ స్వచ్ఛందనాయకులైన ఆచార్య రంగా అభీష్టము త్వరలో నెరవేరి వారికి పూర్ణాయుస్సు లభించుగాక!

—

## నెల్లూరుజిల్లాలో 60 కొత్తపోస్టాఫీసులు

ఈదిగువగ్రామాలలో యీమధ్య కొత్తగా పోస్టాఫీసులను స్థాపించారు.

నెల్లూరుతాలూకా

(1) విడిగుంటపాళెం (2) కనుమూరు (3) రేబాల (4) బ్రహ్మదేవం (5) గంగపట్నం (6) మామిడిపూడి (7) అల్లీపురం (8) ఈపూరు (9) నెల్లూరుటౌనులో వుస్తాసాహెబుపేట (10) కృష్ణాపట్నం (11) ముదుమూడి (12) టౌనులో పత్తేఖాన్‌పేట (13) ట్రంకురోడ్డు (నెల్లూరు).

కావలితాలూకా

(1) చినఅనమలూరు (2) తుమ్మలపెంట (3) బ్రాహ్మణక్రాక (4) సిద్దనకొండూరు (5) సోమవరప్పాడు (6) కావలికల్వేరు (7) చింతలదేవి (8) భీమవరం (9) గట్టుపల్లె (10) బోగోలు (11) దాదువుదెన్నె.

కోవూరుతాలూకా

(1) తలమంచి (2) వావిళ్ల (3) మినగల్లు (4) ఇనమడుగు (5) రేబాల (6) నార్త మోపూరు.

ఆత్మకూరుతాలూకా

(1) బట్టేపాడు (2) మంగుపల్లె

కనిగిరితాలూకా

(1) గర్లపేట (2) పెద్దిరెడ్డిపల్లె (3) మోపాడు (4) గుడిపాటిపల్లె (5) వందువవాగులవరం (6) వేములపాడు (7) గుడిపాడు (8) నుంకవరం (9) చాకిరాల (10) కొడిగుంపల (11) లింగారెడ్డిపల్లె (12) కోటపేడుఅగ్రహారం (13) వొద్దిచింతలం.

ఉదయగిరితాలూకా

(1) బసినేనిపల్లె (2) కంపసముద్రం (3) గువ్వాడి (4) అప్పసముద్రం (5) బిజ్జంపల్లె.

కందుకూరు తాలూకా

(1) పలుకూరు (2) జరుగుమల్లి (3) కొండముడుసుపాళెం (4) మాచవరం (5) నరసింగోలు (6) కందుకూరుబజారు (7) చెరుకూరు.

గూడూరుతాలూకా

(1) కలిచేడు (2) ఏరూరు (3) గ్రిద్దలూరు (4) నరసింగరావుపేట (గూడూరు)లో. సూళ్లూరుపేటతాలూకా: కోటపోలూరులో. వెంకటగిరితాలూకా: బాలాయపల్లెలోనూ పోస్టాఫీసులు పెట్టారు.

## ఇండ్లస్థలముల విక్రియము

★

ముత్తుకూరురోడ్డుకు పడమర — క్రొత్తకాలువకు పడమర — రైలురోడ్డుకు తూర్పున — నెల్లూరు సౌతు రైలు స్టేషనుకు — వి. ఆర్. కాలేజి — జండాపీడు ఆఫీసు మొదలగువాటికి అందుబాటులోను — సమీపమునవున్న ఇండ్లస్థలములు విక్రియమునకున్నవి. మొత్తము విస్తీర్ణము 5 య॥ 02 సెంట్లు రోడ్డుపోగా 34 ప్లాటులుగా నిర్ణయింపబడినవి. ప్లాటులు 40 అం॥ల మొదలు 95 అం॥ల వరకున్నవి. అంకణము రు 45—0—0 ల నుంచి విక్రియించబడును. కోరుగాకొనువారికి యుకరముం ప్రకారము విక్రియించబడును. అన్ని వివరములకు ఈక్రింది అడ్రసుకు వ్రాసిగాని — సముఖమునగాని తెలిసికొనవచ్చును. ఇట్లు.

నందగిరి రామమూర్తిరావు

తే 4—11—48 ది. బూహ్యమిషనరా.

263/13 వ వార్డు, ఆలాంపేట — నెల్లూరు.


## పసిపిల్లలకు

★

అజీర్ణము మూలకి లివరుజబ్బులు వచ్చును. అపైన పాండువు, కామెల, వాపు. మొదలగు దారుణవ్యాధులు కల్గును. లివరుపచ్చినతర్వాత అదిపోగొట్టుకొనుటకుమందులువెదకుటకన్న బిడ్డలకజీర్ణము రాకుండ జేసికొనుటయే మంచిది. అందుకు

## బాలసఖి

వాడుడు. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, పీటిపలన కలుగు జలుబు, జ్వరము మొదలగు వ్యాధుల పోగొట్టి. బిడ్డలకు మంచిఆగ్ని.ఉత్సాహము, ఆరోగ్యము, బలము నొసంగును. సీసా 2—0—0

పి. ఆర్. గోపాల్‌బ్రదర్సు,
ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.

## మంచి రకాలు

★


బెంగుళూరు
బెనారసు
బెంగాలు
మిల్లు
బిన్నీ
చేనేత

అన్నిరకాలూ
తక్కువ ధరలకు
దొరికేచోటు
రాయవరపు శంకరయ్య & సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు

శాస్త్రీయ ఆయుర్వేద
పేటెంటు ఔషధములకు..
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

50 సం॥లుగా లోకప్రఖ్యాతిజెందిన
## మదనమంజరి మాత్రలు
ఈ మాత్రలు స్వప్నదోషము, శీఘ్రస్ఖలనము, దాతుక్షీణమువలన పుట్టురోగములను తొలగించి వీర్యపుష్టి కల్గించి, ధాతువును గట్టిపరచును. అజీర్ణమును పారదోలి, తీక్షణశక్తిని వృద్ధించును. శరీరమునందు ఉత్సాహమిచ్చును. వెల రు 1—4—0 లు.

## రమనవిలాసిని
రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును. వీర్యమును స్తంభించుటకు యుక్తమైన ఔషధము. అశక్తులైన యువకులయందు శక్తి. ఉత్సాహమునిచ్చును. వెల రు 1—4—0 లు.
మదనమంజరి ఫార్మసీ,
184, బైనాబజారురోడ్డు — మద్రాసు.
నెల్లూరు:- ఆర్యాఫార్మసీ — ట్రంకురోడ్డు




స్వచ్ఛమైన
నీలగిరి
తైలమును
వాడండి
సాకరియాడిపో
—నెల్లూరు—

## పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)
మామందు అమోఘంగా పనిచేస్తుంది. ఆహ్వారి బాధనుండి మిమ్మల విముక్తం చేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారంమందు రు. 7—0—
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు



— జమీన్‌రైతు —
సాలుచందా రు 6—0—0
విడిప్రతి 0—2—0

# బానిసత్వాన్ని తొలగిస్తే పాదచార్లమై మా రాష్ట్రం చేరుకుంటాం

## (మంత్రులముందు నిర్బంధితుల విలాపం)

(1 వ పేజీ కొరవ)

ఉపరిశ్రమపై రూ 84 967—14—8 లు ఖర్చు పెట్టగా రూ 1.27 380—0—2 మిగిలింది. దక్షిణ భారతదేశంలో అగ్గిపుల్లల ఉత్పత్తిదార్ల సంఘంవారి కార్యదర్శి దీనిని దర్శించినప్పుడు, దీని పరిశ్రమ వృద్ధిచేస్తే సంవత్సరానికి కనీసం 20 వేల రూ. లాభం రాగలదని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఇదిగాక విద్యకై 9 వేలు, వైద్యసౌకర్యాలకు 2.500 రూ.లు ప్రభుత్వం ఖర్చుపెడుతుంది. గ్రామాల్లో విద్యావ్యాప్తి, వైద్యసహాయం విషయాల్లో ప్రభుత్వ పాలసీని బట్టి యిది సాధారణ పరిస్థితుల్లో అయినా ఖర్చుపెట్టవలసిందే. సెటిల్మెంటు నిర్వహణ ఖర్చులు 17 వేలరూపాయలౌతవి. పరిశ్రమలు అభివృద్ధిచేస్తే దీన్ని వాటి ఆదాయమునుండే సరిపెట్టవచ్చు.

వ్యవసాయంపై 15,179-10-7 ఖర్చుపెట్టబడింది. ఎరువు అమ్మకం, యిప్పుడు పశువులుండడం లెక్కవేస్తే ఖర్చులు తేల్చవచ్చు.

సెటిల్మెంటుకు ఒక కోఆపరేటివ్ స్టోరుంది. అది 20 రూ పెట్టుబడితో ప్రారంభింపబడినా యిప్పుడు రిజర్వుఫండులో దీనికి 10, 328.1.0 ఉంది.

ఈ సెటిల్మెంటు భవిష్యత్తును గూర్చి జిల్లాకాంగ్రెస్ సంఘం యీ క్రిందిసూచనలు చేసింది.

క్రిమినల్ ట్రైబ్సు చట్టం రద్దుకాబడినా యిలాంటి సెటిల్మెంటులు మూసేయకుండా కొనసాగించడానికి అవకాశముంది. వీరు బొంబాయి రాష్ట్రానికిచెందిన కంజర్‌భట్ జాతివారని, వారికిగా మద్రాసు ప్రభుత్వం ఖర్చుపెట్టకూడదనే ఆక్షేపణొకటుంది. వీరిని తీసుకోమనగా వీరు వారిరాష్ట్రానికి చెందినవారు కాదని బొంబాయిప్రభుత్వం నిరాకరించింది. దానివల్లవీరు ఒక రాష్ట్రానికి చెందినవారుకాదని తేల్తున్నది. వారు తమిళం, మరాఠీ కలసిన ఒక మిశ్రమభాష మాట్లాడుతారు. వీరుముత్తాతలు మనరాష్ట్రానికొచ్చి, ఓలిచిపోయి, మన ఆచార వ్యవహారాలు కలవాటుపడ్డారని విచారణవల్ల తెలుస్తున్నది.

వీరిని వదలిపెట్టెయ్యడంవల్ల వారు రాష్ట్రంలో గ్రిమ్మరుతూ మునుపటి దొంగతనాల కలవాటుపడతారు. వీరిలో కొందరు యువకజనం - యితరపరిశ్రమల్లో పనిచేస్తున్న కొందరు యిచ్చటనే వుండిపోవలసివస్తుంది.

సెటిల్మెంటును కొనసాగించ పుద్దేశిస్తె అవసరమైతే యితర సెటిల్మెంట్సులో వున్నవారినిగూడా దీనిలో చేర్చవచ్చు.

మేమిదివరలో తెలియపరచినట్లు యిది పెద్ద కుటీరపరిశ్రమల కేంద్రంగా అభివృద్ధికితేబడింది. ప్రభుత్వం అప్పుగా గ్రాంటులిచ్చినా పై పరిశ్రమలు అభివృద్ధిపరిస్తె ప్రతిసంవత్సరం యిచ్చివేయగలగడమేగాక స్వయంపోషకంకాగలదు. అనధికార క్షేత్రసంక్రిందయినా దీన్నినడపవచ్చు. తిరవి సమస్యగావున్న దేశదిమ్మరులు - శక్తిగల నిషిద్ధకులము యిచ్చటచేర్చి వారికి జీవితవసతి కల్పించ ప్రభుత్వం ఆలోచిస్తేబాగుంటుంది. ఇది యిచ్చట విజయమైతే యిదేపద్ధతి యితర సెటిల్మెంటులలో గూడా ప్రవేశపెట్టవచ్చు. ఇచ్చటవచ్చి నివాస మేర్పరచుకోదలచినవారికి అవకాశమిస్తె వారిసన్నిహితంవల్ల నేరస్తులుబాగుపడే అవకాశంగూడావుంది. ఇప్పటియువకజనం అభివృద్ధి గమనించదగివున్నది. డి.ఎ.బి.దీన్ని ఇక పదిసంవత్సరాలపాటు నడపడం అవసరమని సూచించారు. జిల్లాకలెక్టరుగూడా ఇప్పటికిచాలా అభివృద్ధికనపరచిందని - ప్రభుత్వసహాయముంటే యింకా అభివృద్ధి చూపగలదని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. పీ టి వి ప్రభుత్వం గమనించవలెను.

దీన్ని యిప్పుడు ఒక అనధికార సంఘంక్రింద గాని - జిల్లాకాంగ్రెసు పెత్తనంక్రిందగు గానితెస్తె సెటిల్మెంటును రద్దుచేసినా కుటీరపరిశ్రమల కేంద్రంగా అవిచ్ఛిన్నంగా కొనసాగించుటకు అవకాశముంటుందని విజ్ఞప్తిచేస్తున్నాము.

ఏవిధంగాఅయినా దీన్ని యిప్పుడున్నట్లు అధికార్ల సహాయంతోగాని - ప్రభుత్వ సహాయంతో పూర్తి అనధికార సంఘంద్వారాగాని దీన్ని నడపడము అవసరమని మా దృఢాభిప్రాయం.

• • •

సెటిల్మెంటు చేరినతర్వాతనే మాధవమీనన్ - అచ్చటి మేనేజర్ను సెటిల్మెంటు విషయాలనుగూర్చి సమగ్రంగా విచారించారు. సాధారణ పరిస్థితుల్లో వారికావలాకు పోలీస్‌సహాయం అవసరంలేదని - సి. టి. అక్టు రద్దుచేసి - సెటిల్మెంటులు మూసెయ్యమని ఉత్తర్వులు చేసినందున వారిపనిక్లిష్టంగావుందని - అందువల్ల ఒక ఔట్ పోస్టు పోలీసుస్టేషను పెట్టవలసివచ్చిందని - నిర్బంధితుల్లో ఒక్కరికివుండాలని యిష్టంలేదని - వారిని వదలితే మునుపటివృత్తికేపోయి - నేరాలు యెక్కువ కావచ్చుని - నేతకుకావలసినంత నూలు యివ్వగలిగితే నేతపరిశ్రమ లాభదాయకంగావుండగలదని చెప్తూ - సెటిల్మెంటును కొనసాగించడము అవసరమనే అభిప్రాయాన్ని వెలిబుచ్చిరి.

భోజనానంతరం నిర్బంధితుల నిలిపించి వారి అభిప్రాయములను మంత్రులు తెలుసుకొనిరి. వారు మంత్రులకు ఒక వినతిపత్రం సమర్పించారు. అందులో దేశం స్వాతంత్ర్యమైనందుకు తమసంతోషాన్ని వెలిబుచ్చుతూ, పన్నెండు సంవత్సరాలుగా బానిసత్వాన్ననుభవిస్తున్నతమకు విముక్తి ప్రసాదించమని ప్రార్థించారు. తమకు భుక్తికి చాలినంతలేదని యిచ్చిన భూముల్లో కష్టానికి తగ్గఫలితం దక్కలేదని, తమ స్వరాష్ట్రానికిపోయి స్వజనులను చూడాలంటే చాలాదూరమని, వివాహాలు అచ్చటికిపోయి చేసుకోవాలని, అబద్ధాలు తాము భరించలేమని అందువల్ల తమను వదలితే తమరాష్ట్రంపోయి గుడ్డలమిల్లులో పనిచేసుకొని సుఖజీవనం గడుపుటకు అవకాశముంటుందని వారావినతిపత్రంలో తెలియజేశారు.

“మీరిచ్చటుంటే మీజీవనభృతికి తగినవసతులు కల్పిస్తాము. చదువు సాములు నేర్పిస్తాము. అన్ని సౌకర్యాలు కలుగజేస్తాము, వుండగూడదా?” అని మంత్రులు ప్రశ్నిస్తే స్వరాష్ట్రాన్ని వదలి కానన దేశంలో కాలం గడపడం తమకేమాత్రం యిష్టం లేదని, యిచ్చట తమను నానాహింసలు పెడుతున్నారని, తమస్త్రీలు దుర్వ్యాపారానికి లోనవుతున్నారని యితరులవల్ల తమ స్త్రీలు పరాభవింపబడుతున్నారనిగూడా వారు మొరపెట్టుకుంటూ విలపించారు. మంత్రులు త్వరలో నిర్బంధంసడలిస్తూ ఉత్తర్వు పంపగలమని, అంతవరకు వేచివుండవలసిందని, కొందరుపోయినా వుండదలచినవారుంటే వారికి సౌకర్యములు కలుగజెయ్యగలమనిచెప్పి, వుండదలచినవారిని చేతులెత్తమనగా ఒక్కరూ ఎత్తలేదు. “మిమ్ములను బొంబాయిరాష్ట్రంలోకి రానివ్వరు. ఏంచేస్తారు?” అనిప్రశ్నించగా “మమ్మల్ని ముందువదలితే పాదచార్లమై మాదేశం చేరుకుంటాం” అని వారు జవాబిచ్చారు.

రెండుగంటలనుండి వారి నివాసస్థలాలు, నేతపరిశ్రమకేంద్రం, అగ్గిపెట్టెఫ్యాక్టరీ సందర్శించి, అచ్చటి పాతకాలంలో అధికార్లతో సెటిల్మెంటువిషయం రహస్య సమావేశంజరిపి బయలుదేరి నెల్లూరుచేరిరి. మంత్రులుకార్లు బయలుదేరేటప్పుడు రోడ్డుకిరువైపులా నేరస్థులు బార్లుదీరి ‘గాంధీమహాత్మాకు జై!’ అనే నినాదాల్తో వీడ్కోలిచ్చిరి.

—మా ప్రత్యేక విలేఖరి.

# చింతలదేవి భావి వుపయోగం

## శాసనసభ్యుడు వెన్నెలకంటి రాఘవయ్యగారి సూచన

నెల్లూరుజిల్లాలో సుమారు 30 సంవత్సరముల క్రిందట ఎరుకల, యానాది నేరస్తులకు బిట్రగుంట సెటిల్మెంటును ఏర్పరచి 400 ఎకరముల అల్లూరు వారిభూమిని వారికి ప్రత్యేకించి, సుమారు అయిదు వందల కుటుంబాలను రాష్ట్రంలోని అన్నిప్రాంతములనుండితెచ్చి యిచ్చటచేర్చిరి. బాప్టిస్టు మిషను వారి రాజపెత్తనంలో సంవత్సరానికి దాదాపు రెండులక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చుపెట్టుచుండినది. ఇచ్చట బంధింపబడ్డవారిసంఖ్య మూడు నాలుగు సంవత్సరాలనుండి 27 గురికి తగ్గివచ్చినను సెటిల్మెంటుమాత్రం పోనందున ప్రభుత్వమునకు సెటిల్మెంటును రద్దుచేయవలెనని 1946 లో సిఫారసు చేసివుంటిమి. 1947 లో మరల ఆందోళన చేసినప్పుడు మంత్రి మాధవమీనన్‌గారు మాసం క్రితం దీనిని రద్దుచేసి యీ 27 గురికిగా దుబారగుచుండిన 50 వేల రూపాయలను మిగిలించినారు.

### చింతలదేవి

ఇక్కడుండేవారు బొంబాయిరాష్ట్రంలో సంచరించుచుండిన కంజర్‌భట్ జాతివారు. హిందువులు. సోమరితనము అనాదినుండి అలవాటు. పూర్వం మనరాష్ట్రంలో ప్రవేశించి నేరములు చేయుచుండినందున మద్రాసుప్రభుత్వం వీరినిపట్టితెచ్చి 12 సంవత్సరములక్రిందట బంధించి సుమారు వెయ్యి ఎకరముల వీరికిచ్చి, ఒక ప్రత్యేక పోలీస్‌స్టేషను, డిప్యూటీ సూపరింటెండెంటు యాజమాన్యాన ఏర్పరచి, వారికి జీవితవసతికల్పించి, చదువుచెప్పించి వృద్ధిచేయుటకు ప్రయత్నించిరి. సాలుకు వీరికిగా ఖర్చు సుమారు 80 వేలు.

గతంలో మంత్రిగావున్నప్పుడు మేమిదివరకు యీ సెటిల్‌మెంటును ఎత్తివేయవలసిందని ప్రభుత్వానికి సిఫార్సుచేశాము. రద్దుచేయుటకు వీలులేకున్నచో బొంబయి నేరస్తులైనందున బొంబయి గవర్నమెంటు వీరిని తీసుకొనవలెనని అప్పటి హోంమెంబర్ గారికి జాబువ్రాసియుంటిమి. కాని వారందుకు సమ్మతించక యీబాధ్యత తమదికాదని తెలియపరచిరి. దూరాన్నుండి నిప్పుపెట్టెల కొయ్య తీసుకొని రావలసివున్నందున, రైల్వే స్టేషనుకు 40 మైళ్ళు దూరానవున్నందున రవాణా ఖర్చులు హెచ్చి యీపరిశ్రమ సఫలముకాలేదు. విద్యావ్యాప్తిమాత్రం చక్కగా జరిగింది. ఈ సెటిల్మెంటునుగూడా రద్దుచేస్తూ మంత్రిగారు ఉత్తరువుచేసివుండిరి. కాని మన జిల్లా కాంగ్రెస్‌కమిటీ వారి ఆక్షేపణపై పరిశ్రమలమంత్రి సీతారామరెడ్డి, మాధవమీనన్‌గారలు వచ్చిచూచిపోయిరి.

దీనివల్ల ప్రభుత్వానికి మిగులగల ద్రవ్యం సాలీనాలక్ష. మనవలెనే స్వాతంత్ర్యాన్ని అభిలషిస్తూవుండే సుమారు 400 స్త్రీపురుషులకు విముక్తి కలిగింది.

ఇన్నాళ్ళనుండి సి. టి. ఆక్టువల్ల బాధపడుచుండినమనజిల్లా నేరస్త ప్రజలను అచ్చటచేర్చి, భూమిపరపతి సంఘాన్ని స్థాపించి, లక్ష రూపాయల విలువగల గృహపరికరములు, పశువులనుయిచ్చి వీరిని బాగు పరచవలెనని ప్రభుత్వానికి నాసూచన.


# న్యూ ఇండియా

★

చేర్మెన్ — శ్రీ ఎ. డి. షరాఫ్‌గారు
వైస్ చేర్మెన్ — శ్రీ జె. ఆర్. డి. టాటాగారు

హిందూదేశాని కంతటికి ఎక్కువ అభివృద్ధిచెందిన ఇన్సూరెన్సు కంపెనీ.

1947 లో అభివృద్ధియందు ప్రత్యేకతను చూపింది

| | | |
|---|---|---|
| మొత్తం చందాలు వేయబడిన మూలధనం | | రు 3,56,05,275 |
| చెల్లించిన మూలధనం | .... | .... 71,21,055 |

భీమా వ్యాపార సంఖ్యలు

| | ప్రీమియం రాబడి. | ఫండు (నిధి) |
|---|---|---|
| అగ్ని భీమా .... | 1,06,12,046 .... | 82.44,810 |
| నౌకా భీమా .... | 38,59,543 .... | 68,59,543 |
| ప్రమాద భీమా .... | 28,16,074 .... | 23,76,430 |
| జీవిత భీమా .... | 2,22,94,745 .... | 7,51,89,311 |

కొన్ని గమనించదగిన సంఖ్యలు

| | | |
|---|---|---|
| మొత్తం నిధులు | .... | 10,41,42,735 |
| మొత్తం ఆస్తులు | .... | 12,74,37,550 |
| అమల్లోయున్న జీవితపాలసీలు | .... | 41,84,97,544 |
| 1947 లో నికరాదాయము | .... | 27,31,893 |

# న్యూ ఇండియా అస్యూరెన్సు

(కంపెనీ, లిమిటెడ్.)

హెడాఫీసు: బొంబాయి.

జీవిత, అగ్ని, నౌక, ప్రమాద భీమా వ్యాపారాలు నిర్వహిస్తారు.

మద్రాసు బ్రాంచి 4/5 ఫస్టులైన్‌బీచ్ | సబ్ఆఫీసు : సుబేదారుపేట రోడ్డు (పోస్టుబాక్సు నెం 39) నెల్లూరు.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore.

# ఘాలి సుబ్బరామయ్యకు శిక్ష

## వీరయిట్లే ఎన్నోదగాలు చేయలేదా?

### జడ్జిమెంటు

ఘాలి సుబ్బరామయ్యగారికి 3 మాసములు శిక్ష విధిస్తూ చెప్పిన తీర్పులోని వివరభాగాలు:—

"ఇక విచారించవలసిన విషయములు-

(1) ముద్దాయి కృత్రిమముగను, మోసముగను ప్రవర్తించెనా?

(2) ముద్దాయి కృష్ణమూర్తిరావువద్ద దగాచేసి అప్పుడప్పుడు సైకము తీసుకున్నాడా?

ప్రాధానసాత్రిఅయిన వసంతఅనే ఆమె. అసలు లేనేలేదని సాక్ష్యమువలన రుజావుఅయినది. యీ విషయం సాక్షులుకూడ యిదమిద్ధమని చెప్పలేదు. అట్లు వసంతఅనే ఆమె వుండివుండినయెడల, ఆమె తనసోదరియే అయినయెడల ఆమెను కోర్టులో హాజరు పరచిగాని, తగినరుజావుగాని ముద్దాయి చూపించవలసియుండెడి. అలాగు యేమియుచేయలేదు. ఆస్త్రీ ఎవరో బయటరాలేదుకాని వసంత పేరుతో ముద్దాయి ఆయనకు వుత్తరములు పంపుచుండెడివాడు. తాను తన సోదరినియిచ్చి వివాహముచేస్తానని చెప్పలేదని ముద్దాయిచెప్పుట శుద్ధ అబద్ధము. తామువ్రాసిన అన్ని వుత్తరములలోను వసంతనుగూర్చి వ్రాస్తూ, పెండ్లి ప్రయత్నములుచేస్తానని తెలియచేసెడివాడు. వసంత అనే ఆమెలేనందున, నేను సందర్భములనుబట్టి వసంతఅను ఆమె కల్పితవ్యక్తిఅని తేలినది. ముద్దాయి అట్టిబూటకపు మనిషిపేరుతో వుత్తరప్రత్యుత్తరములు జరుపుచు తనకు భార్యకావలయునని అభిలషించుచున్న ఒక ముసలి మనిషిని (69 సం) మోసగించ ప్రయత్నించినాడు. ఈనడవడి ముద్దాయి కృత్రిమముగను, మోసముగను ప్రవర్తించినాడని తప్పక యేర్పడినది.

ఇక రెండవవిషయం:

ముద్దాయి నడవడినిగూర్చి విశేషముగా చెప్పవలసియున్నది. ముద్దాయితాను పాతస్నేహితునివద్ద అప్పులు తీసుకొంటూవుండినానని చెప్పినాడు. అయితే కృష్ణమూర్తిరావు ముద్దాయిని 1942 ప్రకటన తర్వాతే తెలుసునని చెప్పినాడు. ప్రకటన రుజావుచేయలేదు. తనసోదరిని ఆమెకు వున్నఆస్థితోయిచ్చి వివాహము చేస్తానని వాగ్దానముగూర్చి కట్టలుకట్టలుగా వుత్తరములు సాక్ష్యముగావున్నవి. ఎదోఒక కారణంతో ముద్దాయి వసంతను, కృష్ణమూర్తిరావును కలుసుకోకుండ జరిపినాడు. ముద్దాయి అనేకపర్యాయములు సైకము కోరివుండినాడు. ముద్దాయి తాను కృష్ణమూర్తిరావుకు ప్రోనోటువ్రాసియిస్తానని చెప్పినానని, అందువల్ల క్రిమినల్‌చర్య యేమియులేదని చెప్పినాడు.

వసంత అనే వూహావ్యక్తి పేరుతో మోసంగా అప్పుడప్పుడు తీసుకొన్నసైకం ముద్దాయి వ్రాసిన బాబుకట్టలు పరిశీలిస్తే అడుప్పును తిరుగ యివ్వ వేయవలెనను విశాలభావం, ఆదర్శంతో అతడు వ్యవహరించినాడని ఎవరైనా దృఢంగా అభిప్రాయపడగలరా? రానెందుకు పనికిరానప్పి, తాను యిచ్చిన అర్వాప్పులకు ప్రతిఫలంగా వసంతను వివాహమాడి ఆమెను, ఆమెఆస్థిని పొందవచ్చునని అభిప్రాయపడుచుండిన అవృద్ధుని తెలివితక్కువతేత అతని ఔదార్యంతో తీవిస్తువుండిన ముద్దాయి ఎగవేసే దురుద్దేశ్యంతో కారణపోతే ప్రామిసరీనోటు వ్రాసియిస్తానని ఎందుకుచెప్పును? కాబట్టి ముద్దాయి చెల్లించుటకు తనవద్ద యేమిలేదని తాను చెప్పినవన్నీ నెరవేర్పలేనని తెలిసియే అర్వాప్పులు తిరుగా యిచ్చివేసెదనని చెప్పినాడు. ప్రా॥ సాక్షి (కృష్ణమూర్తిరావు)ను దబ్బు అడిందడము, ముద్దాయి యేఅభిప్రాయంతో చేశాడా అనే దాంట్లోనే యీకేసు దోషమంతా గర్భితమైవున్నది

కృష్ణమూర్తిరావు పెద్దమనిషి. లోకవ్యవహారములు తెలిసినవాడు. పోలీసుశాఖలో అనేకసంవత్సరములు పనిచేసి అనుభవమును సంపాదించినాడు. సంతానములున్నది. వాళ్లు కాపురముచేయుచున్నారు. ఇటువంటిఆయన ఈవిధమైన కామపిచ్చిలో బడ్డాడు. వసంతవ్రాయు ప్రతిబాబు అపరిమితమైనభాషతో యిమిడి హీనజాతిస్త్రీలు వ్రాయువద్ధతితోయి మిరియుండెడివి. ఈవిషయమైనను ఆయన కళ్లుతెరవలేదు. తనవయస్సుగాని (69 సం॥), అనుభవముగాని, తనబుద్ధిగాని తనకు సహాయపడినట్లులేదు. ఏపెద్దమనిషిఅయినను అటువంటి అవినీతికరమైన, తుచ్ఛమైన వుత్తరములను స్వీకరించుటకు అంగీకరించడు. తనకువచ్చిన అట్టి ప్రథమవుత్తరముతోనే యీ వ్యవహారమును అంతమొందించి యిక అటువంటివారితో సంబంధము పెట్టుకొనియుండకూడదు. అందువల్ల యీ వుత్తరప్రత్యుత్తరములు, మోసమునకు తావుండెడిదిగాదు. అదిగాక కృష్ణమూర్తిరావు కట్టలకట్టల వుత్తరములు, ఒక అమర్యాదస్త్రీకి నిగ్గుమాలిన ప్రేమవుత్తరముల బూతులతోనిండినవి తాను అవిధమైన మనిషికాకపోతే వ్రాయుచుండునా ఎవరిని నిందించి లాభములేదు. ముద్దాయికంటె ఎక్కువగా తన్నుతానే నిందించుకొనవలెను.

ముద్దాయి, కృష్ణమూర్తిరావు లోకుముఖనిపెట్టి అతనిమీద అవినీతితనమును సాగించెను. బుద్ధిగల పెద్దమనిషి ఎవరైనను యిటువంటి నీచమనుష్యులతో సంబంధము పెట్టుకొనియుండడు. ఇట్టివిషయము సౌఖ్యదాయకముగాదు. కష్టపరంపరలకుతావిచ్చును. అయితే కృష్ణమూర్తిరావుకు సౌఖ్యము అనే విషయముగూర్చి అంతగా అవసరము కన్పడలేదు. వసంత తనకున్న యావదాస్థితో తనవద్దకువచ్చునను ఆశయే ప్రాముఖ్యము. ఆయన ధనదేవతనే పూజించుచున్నట్లు వున్నారు.

ప్రజాసేవ సంపాదకుడయిన ముద్దాయి, మిక్కిలి అవమానకరమైన విధముగా ప్రవర్తించినాడు. డబ్బులేనితనము, పేదత్వము అతనిని యిటువంటి ప్రమాదకరమైన మార్గమునకుత్రిప్పినవి తాను ఒక సంపాదకుడు, ఇటువంటి విధముగా నడచుకొనియుండకూడదు. ఇతనికి వయస్సు చెల్లినది, ఇటువంటి విషయములో తోక్యము కలుగచేసికొనుట ప్రథమపర్యాయముగాన కొంచెము తేలికగా చూచుట మంచిది. ముద్దాయి నేరము చేసినాడు. కావున అతనికి మూడునెలల కఠినశిక్ష విధించుచున్నాను.

• • •

### సుబ్బరామయ్యగారి జాబు

తే 22–10–48 ది వెలువడిన మీవారపత్రికలో 7-వ పేజీలో "ఘాలి సుబ్బరామయ్యగారికిశిక్ష"అను శీర్షికక్రింద వ్రాసినవదానిలో కొన్ని పూర్తి అసత్యవిషయములను ప్రకటించియున్నారు. మీరు ప్రకటించిన అసత్యవిషయములవలన ప్రజలలో నాపైన యొకవిధమైన దురభిప్రాయమేర్పడి యెక్కువ దేహఅస్వస్థతలోనున్న నా విత్యజీవితమునకు భంగమేర్పడినది. అందువలన ఇందువెంట ప్రత్యేకముగ పంపిన మ్యాటరును తే 29–10–48 ది వెలువడనున్న మీ పత్రికలో "నెల్లూరుముచ్చట్లు"అను శీర్షికక్రింద ప్రకటించు వార్తంపేజీలో వెనుక నన్ను గురించి 22-10-48 మీ పత్రికలో ప్రకటించినట్లే ఆకర్షవంతముగ ప్రకటించుచు అసత్యవిషయములను ప్రకటించినందులకు మీ విచారమును పత్రికద్వారా వెలిబుచ్చవలెను, అట్లు మీరు చేయనియెడల మీపైన న్యాయస్థానములో తగుచర్య గైకొనబడునని తెలుపడమైనది.

నెల్లూరు 25.10.48 } ఘాలి సుబ్బరామయ్య సంపాదకుడు 'ప్రజాసేవ'

### సుబ్బరామయ్యగారి ప్రకటన,

పై శీర్షికక్రింద 22–10–48 తేది వెలువడిన "జమీన్‌రైతు" పత్రిక 7 వ పేజీలో ప్రకటించిన మ్యాటరును చూచినాను. అందుకొన్ని పూర్తి అసత్యవిషయములు ప్రకటించియున్న కారణమున ఈ క్రింది కొన్ని ముఖ్యవిషయములు లోకమున తెలుపవలసిన అవసరమైనది.

నేను అప్పీలునందున్న కారణమున కేసును గురించిన సత్యాసత్యములు లోకమున తెలుపవలసినదికి ఇది సమయముకాదు. అసలు కేసునందు ప్రస్తావనకేరానట్టి అసత్యవిషయములు "జమీన్‌రైతు" పత్రికలో ప్రకటించియున్న కారణమున వానికి మాత్రము ప్రత్యుత్తరమిచ్చుట అత్యవసరమైనది.

రంగనాయకులపేటలో తురగా వెంకటసుబ్బమ్మ అనే ఒక స్త్రీ ఫోటోను నేను ఈ కేసులో కంప్లెయింటుదారునికి పంపినట్లును పై స్త్రీతో నాకు ఏలాటి సంబంధములేనట్లును వ్రాయబడియున్నది. ఇది నూటికి నూరుపాళ్లు అసత్యము. వాస్తవములో సదరు స్త్రీ ఫోటోను ఈ కేసునందలి కంప్లెయింటుదారునికి నేను పంపినదిగాని, పంపితినని ప్రాసిక్యూషనువారు నాపైన ఆరోపించినదిగాని, ఈకేసునందు పై వెంకటసుబ్బమ్మ సాక్షిగ విచారించినదిగానిలేదు. తుదకు ఈ వెంకటసుబ్బమ్మ పేరుసైతం ఈకేసులో యెప్పుడుగాని ఉదహరింపబడియుండలేదు.

ఇక వెంకటసుబ్బమ్మకు నాకు యేలాటి సంబంధములేదను విషయములోని సత్యము లోకమునకే బాగుగతెలియును. ఈమె దిక్కులేక యెక్కువ కష్టపరిస్థితులలోయున్న సమయములో సుమారు యేడు సంవత్సరముల కాలము ఈమెకు సహాయమొనర్చి ఈమె భావి జీవితము గౌరవముగ గడుపుటకు ఈమెకు సంగీతమును చెప్పించితిని. ఇప్పుడీమె గుంటూరు పురమున సంగీతపాఠములు చెప్పుకొనుచు కాలక్షేపమొనర్చుచున్నది.

"వీరు ఈలాటి దగాలు అనంతంగా చేసియున్నారు" అని నన్నుగురించి "జమీన్‌రైతు" పత్రికలో వ్రాయబడియున్నది. ఇటువంటిదగా యొకటైనను ఇంతవరకు నేను చేసియున్నానని ఈకేసు సందర్భమున కోర్టువారియెదుట ప్రాసిక్యూషనువారు రుజువరచియుండలేదు. ఇట్టి సందర్భమున యిటువంటిదగాలు అనంతంగా నేను చేసియున్నానని "జమీన్‌రైతు" పత్రికలో స్పష్టముగ ప్రకటించుట మిగుల సాహసము.

నెల్లూరు 25-10-48 } ఘాలి సుబ్బరామయ్య "ప్రజాసేవ" పత్రికా సంపాదకుడు నెల్లూరు.

# రజ్జీ దశ!

## గాంధిజీ, కాంగ్రెస్ అగ్రనాయకులుండిన అహమ్మద్ నగర్ కోటలో నిర్బంధం!

★

రజ్వీ ఎక్కడ నిర్బంధింపబడ్డాడు? ఎర్రకోటలోనా లేక సి. పి. రాష్ట్రంలోనా? రెండుచోట్లాలేదు. శ్రీ గునుపాటి కేశవరాంరెడ్డి 'లిల్డ్' ద్వారా రజ్వీ నిర్బంధాన్నిగూర్చి చెప్తున్నారు. తెలుసుకోండి:—

గడ్డం చెక్కుచెదరకుండా. నిముష నిముషానికి 'టీ' పానీయం పుచ్చుకొంటూ ఎడతెగకుండా సిగరెట్లుకాలుస్తూ, షర్బి సోఫేతంగాతింటూ, ఎక్కువ మనోవ్యధతో అహమ్మద్‌నగర్ కోటలో సైనిక పహరాక్రింద రజ్వీ మహాశయుడు వేంచేసి వున్నాడట.

సైనిక రక్షణలో కోట విశాల ఆవరణంలో వాహ్యాళికిగూడా రజ్వీకి అవకాశం కల్పించారట. అయితే ఒక్కవిషయం మాత్రం అతన్ని ఖిన్నుణ్ణి చేస్తున్నదట అసఫ్‌జాహీ పతాకాన్ని ఎగరెయ్యాలను కున్న అహమ్మద్‌నగర్ కోట జండా స్థంభానికి త్రివర్ణపతాకం అతన్నవహేళన చేసినట్టుగా సగర్వంగా రెపరెపలాడుతుండే అతనిముఖం చిన్నబోతున్నదిట.

ఎర్రకోటకు తీసుకపోయి విచారణ సాగిస్తే జగద్విఖ్యాతిపొందవచ్చుని ఆశపడ్డాడు పాపం! అక్కడుండే పహరావారిని ఎప్పుడు ఎర్రకోటకు తీసుకపోతారని అప్పుడప్పుడూ ప్రశ్నిస్తుంటాడట.

ఎట్లయితే ఏం! దేశస్వాతంత్ర్యం కొరకు పోరాడినఫలితంగా 1942లో గాంధీజీ, నెహ్రూ, తక్కిన కార్యవర్గ సభ్యులకు ఆవాసమైన ఆ చరిత్రాత్మక కోట, యీ ప్రజాకంటకుడికి ఆవాసమైంది. ఎంతటి దశ రజ్వీకి!

• • •

### మా జవాబు

పైకనిన సుబ్బరామయ్యగారి ప్రకటనలో రెండు నిందలు మామీద ఆరోపణచేయబడినవి. అవి కేసునందు లేనివిషయాలు మేము ఆరోపణచేశామట. ఈ అసత్యవిషయాలగూర్చి మావిచారాన్ని తెలుపకపోతే మామీద న్యాయస్థానంలో చర్యతీసుకొనగలనని బెదిరిస్తున్నారు.

అసలు మేమువ్రాసినవి అసత్యవిషయాలా?

(1) ఈకేసులో ప్రస్తావనకురాబడిన వసంత ఫోటోవిషయమును గూర్చి "ఆ పంపబడిన ఫోటో చూడబోతే రంగనాయకులపేటలో తురగా వెంకటసుబ్బమ్మఅనేస్త్రీది" అనివ్రాసినాము. సుబ్బరామయ్య జవాబులో వెంకటసుబ్బమ్మకు తనకున్నసంబంధాన్ని తెలిపినాడేగాని, ఆఫోటో తురగా వెంకటసుబ్బమ్మది ఔనా కాదా అని స్పష్టంగా వ్రాయలేదు. దాన్నిగూర్చి ఆయన సమాధానం చెప్పేదాకా వసంత పేరుతో వ్యవహరించిన ఆఫోటో తురగా వెంకటసుబ్బమ్మదేనని మనము భావించవలసి వుంటుంది. ఈవిషయము కోర్టులో ప్రస్తావనకురాలేదుఅంటాడు. అప్రసక్తి తాను తేవలసినది లేలేదుఅని జడ్జిమెంటులోనే వుదహరింపబడినది. కావున అసత్యంకాదు.

ఇక రెండోవిషయం:—"వీరుఇట్లాటిదగాలు అనంతంగాచేసియున్నారు" అని మేము ప్రకటించినాము. దానికి సుబ్బరామయ్యగారి సమాధానములోగూడా ఇట్టిదగాలు తానుచేయలేదనిచెప్పడు. ఈకేసునందు ప్రాసిక్యూషనువారు తాను యిట్టిదగాలు చేసినట్లు రుజావుపరచలేదు అనిమాత్రం అంటాడు. గాని యిట్టిదగాలు తానుచేయలేదని చెప్పడు దీన్నిబట్టే తాను చేసినాడని వూహించవలసివుంటుంది.

వీరు మాకు రిజిస్టరువుత్తరం యివ్వకపోతే వీరు చేసిన యితర దగాలగూర్చి మేము చెప్పేదలచలేదు గత 10, 15 సంవత్సరాలుగా యీ పెద్దమనిషి యిదే వృత్తిలో వున్నారు. ఏదోఒక పత్రికలో ప్రకటన చేసేదన్నీజాలి ఎవరన్నా మోసపోయి తనవంలో బడితే అట్టివారివద్ద డబ్బు గుంజి నికారిని చేసేదన్నీ యిదీ వీరి కార్యక్రమం.

ఇట్లే మద్రాసులో ఒక పెళ్లవద్ద రు 1800 లు గుంజి అతన్ని నికారిని చేసినాడు.

మరొకరికి దసిపోయిన కాంగ్రెస్‌వ్యక్తి వేదాంతం కమలాదేవి ఫోటోను పంపి రు 100 లు గుంజినాడు, తర్వాత వాళ్లు కనుక్కొని మేలుకున్నారు.

ఉత్తర హిందుస్తానంలో ఒక ముస్లింవ్యక్తివద్ద యిట్లే రు 400 లు గుంజినాడట. అతను యీమోసాన్ని కనుక్కొని యీదగావిషయం ఆ ప్పలే పబ్లిక్ ప్రాసిక్యూటరు మాలెకొండారెడ్డిగారికిగూడా వ్రాసినాడు.

యీమధ్యగూడా మద్రాసువత్రికల్లో ప్రకటనచేసి ఒక పెద్దమనిషిని మోసంచేయ ప్రయత్నించగా అతను యిక్కడమిత్రులకువ్రాసి యీ మోసాన్ని తెలుసుకున్నాడు. వీరికివ్రాసిన ఉత్తరంలో తన చెల్లెలు 4 భాషల్లో ప్రవీణురాలని, మ్యాట్రిక్‌ఫైనల్ దాకా చదువుకున్నదనీ యేమేమోవ్రాసాడట.

ఈవిధంగా ఒక్కొకరికి ఒక్కొకవిధమైనఫోటో పంపేదన్నీ, తనచెల్లెలనే వూహావ్యక్తియొక్క పేరు మార్చేదన్నీ దగాచేస్తున్నారు.

ఇంతవరకైనా విధిలేకుండా బైటపెట్టవలసి వచ్చినందుకు మావిచారాన్ని తెలుపుతున్నాం.

ఇకనైనా యీ వృత్తిని మానుకోవలసినదిగా సుబ్బరామయ్యగారిని కోరుతున్నాము.

ప్రజ్ఞప్తి మావిజ్ఞప్తి

సుబ్బరామయ్యగారు యిదివరకు కొన్నిపొరపాట్లు చేసియున్నను, వారిని క్షమించి సాదరంతో చూడవలెనని కోరుచున్నాము.

ఇప్పుడు వీరుపేదతనంతోనేగాక, అనారోగ్యంతో గూడాఎక్కువ బాధపడుతున్నారు. ఆపరిపయస్సు. లేచుటకు తిరగగలిగినస్థితిలోగూడాలేరట. 'ఉదరనిమిత్తం బహుకృతవేషం'— పద్ధతి వీరివల్లకాని కరుణజూపి ఆదరించప్రార్థన. —జమీన్‌రైతు

# రాయలసీమ మహాసభ

## విమర్శలకు అనంతపురం కాంగ్రెస్ సభ్యుల జవాబు

అనంతపురములో నవంబరు 7.వ తేదీన పై మహాజనసభ జరుగునని ప్రకటనము చూచినప్పటి నుండి కొందరికి ఆవాలు మిరియాలు నూరి త్రాగిన ట్లున్నది.

ఏ మహాఋషియైనా తపస్సు సాగించినప్పుడు తన పదవికి ఎక్కడ మోసము కలుగునో అని భీతి చేత దేవేంద్రుడు దానికి విఘ్నము చేయుటను మనము కథలుగా విన్నాము. కాని ఈభూలోక దేవేంద్రులు అసూయాద్వేషములతో గావించు విఘ్నకార్యములను మేము ప్రత్యక్షముగా కరపత్రములలో చదువుచున్నాము.

రాయలసీమ మహాసభయుండగా వేరు మహాజనసభ యేలయని వీరివాదము. ఈ సీమలోని సభ లన్నిటిని వీరే గుత్తకు పుచ్చుకున్నారా? లేక రాయలసీమ అను పేరట ఇంకేదియు నామకరణము కాగూడదని ఆ పేరును వీరు రిజిష్టరు చేసుకున్నారా?

మహాసభను నడుపుటకు వారికెంత అధికారమున్నది.

తామే నాయకులు. తాము జరిపినదే సభయని వారి వాదమా?

ఏదైనా క్రొత్తసభ ఏర్పడినపుడు తామా సభకు వచ్చి అందులో న్యాయాన్యాయములను తీర్మాన రూపముగా ప్రకటించుట నాగరకత లక్షణము.

తమ, కిష్టముకాకపోయెనా ఆసభకు వెళ్ళకుండ ఊరక యింట కూర్చొనుట ఉత్తమస్థితి.

వలసినచో వేరు సభజరిపి తమ యిచ్చవచ్చిన తీర్మానములు చేయవచ్చును.

అట్లుకాక, జరుప నిశ్చయింపబడిన సభ జరుగ కుండుటకు విరుద్ధ ప్రచారముచేయుట దుర్జనపద్ధతి.

ఆ సభను ఏర్పరచినవారిని స్వార్థపరులని ఇతరుల ప్రోత్సాహముతో జరుపుచున్నారని నిందించుట వారి మనోదౌష్ట్యమును సూచించును.

సభలు జరుపుటకై బెదరించి అట్టి సభ కంతరాయము కల్గింతుమని బెదరించుట నీచాతినీచము.

ఇందువలన వారివాదములోని బలము నశించుచున్నది. మహాజనసభ జరిగినచో తమ పదవు లెచట పడిపోవునో యని వారికిగల భయభ్రాంతులు వెల్లడిఅగుచున్నవి. ఈ ఆశక్తదౌర్జన్యము వీరికి వారిని చేయగలదని.

మహాజనసభ జరుగరాదని నిందించుచు బళ్ళారి వకీళ్ల సంతకములుచేసి ఒక అనర్థ కరపత్రమును పంచిపెట్టిరి. ఇది విజ్ఞానసంపన్నులుగ భావింప బడు న్యాయవాదుల భాషయేయగునేని. అట్టి విద్యాసంపన్నులను తయారుచేసిన విద్యాసంస్థలు దూష్యములుగా భావింపబడవలెను.

1948 లో ఆంధ్రమహాసభ మహావైభవముతో బళ్లారిలో జరుగగా తామింత తలుపుదాటున దాగు కాని ఇప్పుడీ మొలుగులేలనో తెలియదు. ఇప్పుడైనను బళ్లారిలో సభచేయరాదా? ఆంధ్రరాష్ట్రము వలదనరాదా? ఇంటగెలిచిగదా రచ్చగెక్కవలెను. అట్టి కెక్కలేనప్పు డ్వర్గమున కెక్కెదమను? ఇదిగాక రాయలసీమకును సభ అధ్యక్ష కార్యదర్శులగు శ్రీ నీలం సంజీవరెడ్డిగారును మల్లు సుబ్బారెడ్డిగారును వేరొక కరపత్రమును పంచిపెట్టినారు. అదిన్ని కరపత్రములలో ఎన్ని ఊహలు, ఎన్ని కల్పనలు, ఎంత ఆధారములేనివ్రాత? "కోస్తా జిల్లా ఆంధ్రుల ప్రోత్సాహముచే ఈ మహాసభను కొందరువ్యక్తులు జరుపనున్నారట" ఈ దేవరహస్యము వీరికెట్లు గోచరించెను? తాము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శియై ఆంధ్రరాష్ట్రము కావలయునని చిందులు ద్రొక్కినది ఇతరుల ప్రోత్సాహముచేతనా? లేక స్వయంబుద్ధిచేతనా? నంద్యాలసభకు తామధ్యక్షులై చేసిన ఉపన్యాసము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుపదవికి పోటీచేసి ఓడిపోయినంతమాత్రమున ఇంతత్వరలో మరపున కెట్లువచ్చినది?

"శేషరతుగా ఆంధ్రరాష్ట్రములో చేరమని కోరుటకే నవంబరులో జరుపబోవు ఈ మహాజనసభ ముఖ్యోద్దేశమైయున్నది." అని సంజీవరెడ్డిగారు కరపత్రములో వ్రాసిరిగదా?

ఎంత బాధ్యతలేని వ్రాత యిది! దీనికేమైన ఆధారముకలదా? రాయలసీమ మహాజనసభవారి ప్రకటనలలో దేనిలోగాని అట్టి ఊహకు అవసరమున్నదా? శ్రీ సంజీవరెడ్డిగారి సంస్కృతి వారు ప్రకటించిన ఈ దివ్యవాణిలో వ్యక్తమగుచున్నది.

"స్వార్థపరులును కోస్తా జిల్లాల ఆంధ్రుల కీలుబొమ్మలును, రాయలసీమ జిల్లాలలో ఎట్టి పలుకుబడియూ లేనివారును అగు కొందరు వ్యక్తులచే జరుపబడు ఈ రాయలసీమ మహాజనసభను ప్రజలు బహిష్కరించి సహకరించకూడదని విన్నవించుచున్నాము."

ఈ మహాసభను జరుపువారు స్వార్థపరులట ఏమి స్వార్థముకోరిరో? అటుండనిండు. ఎవరు పదవులు వహించి స్వార్థము పెంచుకొనుచున్నారు. అను విషయము లోకమెరుగదా?

తాము అర్థాంమేడలో నివసించు రెడ్డిగారు క్రింది వారిపై రాళ్లు రువ్వెదరు? దానిని గురించి ఎక్కువగా వ్రాయుట కిది చోటుగాదు.

మహాజనసభ జరుపువారు ఎట్టి పలుకుబడియు లేని కొందరు వ్యక్తులు సంజీవరెడ్డిగారు పలుకుబడితోనే పుట్టలేదు. అదిలేని వ్యక్తులు జరిగినంత మాత్రమున అది మహాజనసభ కాకపోదు. అట్టి సభలో కావించిన తీర్మానములు ప్రజాభిప్రాయమును వెలిబుచ్చకపోవు. సంజీవరెడ్డిగారు 23-10-48 తేది మద్రాసునుండి నంద్యాలకు ఒక ప్రముఖ నాయకునికి "మీరు అనంతపురములో జరుపు రాయలసీమ మహాజనసభకు మాకు ఎట్టి భేదములు లేవు. మీతో సహకరించెదము" అని తంతిద్వారా తెలిపినారు. ఈవిషయము వారు మరచినారేమో?


తాము పట్టాభి సీతారామయ్యగారి సృష్టియై శ్రీ కళావెంకటరావుగారి చలువను పెంపొందుచున్న శ్రీ సంజీవరెడ్డిగారు, ఈసభను కావించబూనువారిని కోస్తా జిల్లా ఆంధ్రుల కీలుబొమ్మలని వెక్కిరించుట ఎంత సమంజసముగా నున్నది.

ఈ సభను ప్రజలు బహిష్కరించవలయునట. పైగా సహకరించకూడదట! ఎంతయోగ్యమైన పలుకులివి! పరులకార్యములకు విఘ్నమాపాదించు స్వకార్య దురంధరుల పలుకులింతకంటెయోగ్యముగా నెట్లుండును? కాని, గుండ్రాయి దాచిన పెండ్లిచేసినా సంజీవిరెడ్డిగారు రాకున్నను మల్లు సుబ్బారెడ్డిగారు మల్లయుద్ధమునకు నడుముగట్టినను ఈసభ జయప్రదముగా జరిగియేతీరును. ఇట్లు

రి. రామచంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు, యం. నారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెసు సభ్యుడు, యస్. నాగిరెడ్డి జిల్లా కాంగ్రెసుసభ్యుడు, చల్లా. సుబ్బరాయుడు, జిల్లా కాంగ్రెసుసభ్యుడు,


# కామినియా నూనె [రిజిష్టర్డు]

శిరోజములకు, మెదడుకు, అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

# ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలు పై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:— Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.


## ఓటర్ల చేర్పించుట

### మద్రాసు ప్రభుత్వానికి సూచన

మదరాసు గవర్నమెంటువారు ప్రకటించిన ప్రకారము ఓటర్లను చేర్చడము విషయములో ఉద్యోగములలో నుండువారిని వారివారి స్వగ్రామములకు పోయి వారిపేర్లను నమోదు చేయునట్లు ఉత్తరువులు పుంచునట్లు గోరుచున్నాము, లేక యేజిల్లాలోగాని మరి యేచోట్లనైనా యున్నప్పటికిన్ని ఆ ఉద్యోగికి సొంత అస్తియున్నచోట ఆ ఉద్యోగిపేరు ఆ ఓటర్లలిస్టులోనే చేర్పవచ్చును. ఉద్యోగమందు యితరచోట పేరును లిస్టులో సూచించకుండునట్లు చేయవలెనని కోరుచున్నాము. అట్లు చేయనిపక్షమున అట్టి ఉద్యోగములో నుండువారు వారి స్వతంత్రమును కోల్పోయిన వారగుదురని మనవిచేయుచున్నాము.

ఉదాహరణ:— ఉద్యోగముగాని. గౌరవపదవిగాని. యున్నవ్యక్తి స్వగ్రామము బెజవాడగానుండిన ఉద్యోగమందుచోట నెల్లూరుగానుండును. 180 రోజులేకాదు. ఒక సంవత్సరముగా కూడా యుండినను ఆవ్యక్తికి బెజవాడలో నొక నియోజకవర్గములో స్వస్థానమున తన ఓటింగు నుపయోగించుకొనుటలో ప్రతిబంధకము ఎక్కువగాని నెల్లూరు నియోజకవర్గములో బెజవాడ వ్యక్తికి ఎవరు ఓట్లు యిస్తారు. మంత్రులకుగాని అంతేఅవును. కనుక తక్షణం పైకనుపరచిన అవకాశం వుండునట్లు ప్రకటించవలెనని గవర్నమెంటువారికి మనవి చేయుచున్నాను.

బద్దెపూడి పేరారెడ్డి

ప్రెసిడెంటు

నెల్లూరుజిల్లాజమీన్దారైతుసంఘం.

## "ప్రజారాజ్య" మే మామీద ముందు కత్తిగట్టింది.

ప్రజారాజ్యంమీద తరఫున బత్తిన రామకృష్ణారెడ్డిగారిమీద మేము దుష్ప్రచారం చేస్తున్నామని, మమ్మల్ని ఒక బాధ్యతగలవ్యక్తి అడుగుతున్నారు.

మా సుహృద్భావానికి నిదర్శనం ప్రజారాజ్యం మీద మా రిపోర్టుచదవండి, తరాది మేమేమైనా వ్యతిరేకంగా ముందు దురుకునని వ్రాసినామేమో చూపమనండి. ఉపాకారదంగా 30.9.48 తేది వారి ప్రజారాజ్యంలో జమీన్దారైతునుగూర్చి ముందు దూషణ ప్రారంభించినారు. రాయితో కొట్టినవారిని వెన్నతో ఎందుకు కొట్టగూడదు? అంటే అది మాతప్పిదంగానే వుంటే వుండవచ్చు. అల్లా ఎదటివారు దూషించినా మీరు దూషించకూడదూ అంటే అప్పుడు మేము నేరస్థులమేఔతాము. అట్లాగాకుండా న్యాయంగా విచారించేట్టుంటే వారు ముందు తప్పుజేశారు తర్వాత మేమూ ప్రతీకారంజేశాము, అంతే.

—జమీన్దారైతు.

## బత్తిన రామకృష్ణారెడ్డిగారు మాకు బాకీలేదు.

నాకు రు 500 లు బాకీ అని ప్రకటించినారు. అది సర్వాబద్ధం— —నలగట్ల చంద్రారెడ్డి.

• • •

నాకు రు 500 లు బాకీ అనునది శుద్ధఅబద్ధం. —పొనకా రామిరెడ్డి.

• • •

నాకు రు 250 లు బాకీ అని ప్రకటించినది అనృతం— —దంపూరు ఆదిరెడ్డి.

• • •

గత 29 తేది పత్రికలో నాకు 10 వేల రూ. బాకీ అని ప్రకటించినారు. నాకు బాకీలేదుసరిగదా నేనే వారికి రు 1500 లు యివ్వవలసియుండి చెల్లించినాను. —పర్వతరెడ్డి రాజారాంరెడ్డి.

# నెల్లూరుజిల్లాలో చెరువులపునరుద్ధరణ

—o—

నెల్లూరుజిల్లాలో కూడా చెరువుల పునరుద్ధరణ చేయవలసిన స్కీములో 1948 లో చేర్చబడినది. కాని ప్రస్తుతము చెంగల్పట్టుజిల్లాలో మాత్రమే ఈ పని అమల్లోవున్నది. మనజిల్లాలోగూడా దీన్ని ప్రారంభంచేస్తే బాగావుంటుందనే వుద్దేశ్యంతో ఆయుకట్టు కొన్నగ్రామాలలోవుండే చెరువులు—అనగా అల్లూరు - మైపాడు - కొడూరు - నెల్లూరు - కమవూరు - మనుబోలు- యిటువంటిచెరువులను బుల్‌డోజర్లచేత (మట్టిని త్రవ్వేయంత్రము) త్రవ్వించి మొదటి స్థితికి తీసుకురావలెనని ప్రభుత్వానికి సూచిస్తున్నాము. కలిగిరిచెరువువిషయంలో పదరకాలవల్ 10.5 అ॥ పిక్కలగ్గతే పారుటలేదు. ఉష్ణరకాలవల్ 8.5 అ॥ వున్నాగూడా పారుతున్నది. ఈరెండు కాములకు మధ్యవుండే పెద్దతిప్పను యంత్రసహాయంతో త్రవ్వించి మట్టిని వెలుపలకు పంపగలిగితే కోపూరుకు యెంతోసహాయం కాగలదు. ఇందుకు కావలసిన బుల్‌డోజర్లను ప్రభుత్వసహాయంతో తెప్పించవచ్చు. ప్రభుత్వం యీ సహాయాన్ని చేస్తుందిగాని రైతులు గూడా బండ్లను వుచితముగా సప్లయిచేసి మట్టిని బయటకు తోలుటకు సహాయపడవలసి వుంటుంది. దీన్నిగురించి త్వరలో రైతులసమావేశాన్ని జరుపదలచాము.

—వెన్నెలకంటి రాఘవయ్య.